తీన్మార్
తెలుగు దినపత్రిక

# సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు వరమా ? శాపమా ?

సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం పారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970-77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. బ్యాటరీ తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్‌లో ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనుల శాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండో స్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఏపీ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార?ండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో 5 బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయా ప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు, భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథియమ్ అయినా ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికి తీయాలంటే ప్రకృతి, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2 మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది. పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికి తీయడానికి ప్రయత్నిస్తే 'జోషి మఠ్' లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూ ఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బన ఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభనష్టాలను బేరీజు వేసుకొని, అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలీవియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనుల శాఖ అంచనా వేసినట్టు జమ్మూకాశ్మీర్‌లో 59 లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా.. అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏ మేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురు నిల్వలను కనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్ పాట్ కొట్టినట్టే భారతదేశ పరిస్థితి ఉండబోతున్నదనే వాదనా ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్ద ఎత్తున సహజ నిక్షేపాలను కనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్ని చూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా, సరైన ప్రణాళికలు లేకుండా మరికొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేక రంగాల్లో వెనకబాటుకు గురయ్యాయి. గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, రువాండా లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కనుగొన్నారు. వీటి వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో వీటికి భిన్నమైన ఉదాహరణలు సైతం మనకు కనిపిస్తాయి. సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970-77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు. అక్కడ ఇతర రంగాలు అభివృద్ధి చెందకపోవడం, అక్షరాస్యత అంతంతమాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు, మానవ వనరులన్నీ 'ఆయిల్' రంగం వైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తి స్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది. ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యుఎఇ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్ లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్ని స్తున్నా యి.ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా..పూర్తి స్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది.

# సౌమ్య విద్యామందిర్ లో బతుకమ్మ సంబురాలు



చిట్యాల, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ప్రకృతి పూల పండగ బతుకమ్మ సంబురాలను చిట్యాల మండలం, చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వైభవంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చప్పట్లతో లయబద్ధంగా తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో విద్యార్థులు హోరెత్తించారు. విద్యార్థినిలందరూ ఒకచోట బతుకమ్మ పాటలకు దాండియా నృత్యాలు చేయడం ఆహూతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల వ్యవకర్త బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. తెలంగాణ పోరాటంలో బతుకమ్మ పండగ ఉద్యమానికి ఊపిరి ఇవ్వడంతో పాటు అందరినీ ఏకం చేసిందన్నారు. బతుకమ్మ ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, కోనేటి యాదగిరి, మునుకుంట్ల స్వాతి, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కొసన స్వామి యాదవ్ కుటుంబానికి అండగా ఉంటాం

**- శ్రీ కృష్ణ యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్**



భువనగిరి, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన కొసన స్వామి యాదవ్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా, శుక్రవారం శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా నాయకులు కొసన స్వామి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్ మాట్లాడుతూ కొసన స్వామి మరణంతో ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని ఆయన కోరారు. స్వామి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకుండా శ్రీ కృష్ణ యాదవ సంఘం వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. శ్రీ కృష్ణ యాదవ సంఘం తరుపున ఇరవై వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నరాల నిర్మల వెంకట్ స్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్, మేకల బాలు యాదవ్, భువనగిరి మండల అధ్యక్షులు చుక్కల శంకర్ యాదవ్, అలేర్ మండల అధ్యక్షులు రాజబోయిన కొండల్ యాదవ్, తుర్కపల్లి మండల అధ్యక్షులు సీతారామరాజు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బాత్క అశోక్ యాదవ్, యూత్ మండల అధ్యక్షులు రాసాల లింగ స్వామి యాదవ్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం శరత్ యాదవ్, మండల సంయుక్త కార్యదర్శి బినబోయిన నరేష్ యాదవ్, రాజశేఖర్ యాదవ్, మాకోల్ శివ యాదవ్, బీబీనగర్ యూత్ మండల అధ్యక్షులు కొసన సాయి యాదవ్, శ్రీరాం శ్రీనివాస్ యాదవ్, గోగు శ్రీహరి యాదవ్, గోగు సాయి రామ్ యాదవ్, తదతరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో బిఆర్ఎస్, బీజేపీ పార్టీ లకి భారీ షాక్

**- ఆలేరు లో కాంగ్రెస్ పార్టీ లోకి చేరికల జోష్**



ఆలేరు, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస): ఆలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్, బీజేపీ పార్టీ లకి షాక్ మీద షాక్ తగులుతుంది. నియోజకవర్గస్థాయి లో అన్ని మండలాల అన్ని గ్రామాల నుండి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. తుర్కపల్లి మండలం, వెంకటాపూర్ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ తునుకోజు అశోక్, గ్రామ యూత్ నాయకులు, ఉదయ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు కొడపాక రాముడు, వేముల దశరథ, మాజీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి నరేష్, దత్తాయపల్లి గ్రామం నుండి బీజేపీ యూత్ అధ్యక్షులు అరే శేఖర్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్ విరితోపాటు 150 మందిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. తదనంతరం బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని, ఆలేరు నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలవబోతున్నమని, బిఆర్ఎస్ పార్టీ వాళ్ళ ఎన్ని ప్రలోబాలు పెట్టినా జనం వారిని నమ్మే పరిస్థితి లో లేరని గడిచిన 10 సంవత్సర కాలంలో దొంగ హామీలతో కాలం వెలదిసారని, రాష్ట్ర ప్రజలకు అన్నీ సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తానే అవుతుందని, పార్టీ కష్టకాలంలో వున్న ప్రతి ఒక కార్యకర్తలను సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు గూడపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ, కోమరి శెట్టి నరసింహులు, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రాగుల శ్రీను, దేవురుప్పల మల్లేష్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవురుప్పల ఐలయ్య, సెక్రెటరీ గుంటి మల్లేష్, పాలసంగం ఛైర్మన్ బాలకృష్ణ, వాసుదేవ రెడ్డి, గొప్ప కొండల్ రెడ్డి, యువజన నాయకులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ మైండ్స్ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు






పెబ్బేరు, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్):మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. మండలంల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఉపాధ్యాయురాలు, విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా పాటలు పాడుతూ ఆడిపాడారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు. మన తెలంగాణ సమ సంస్కృతిని చాటడంలో బాగంగా శుక్రవారం వైశాఖాపూర్ ప్రగతి విద్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ఆనందంతో పువ్వుల బతుకమ్మను పూజించారు. విద్యార్థినులు, చిన్నారులు బతుకమ్మ ఆడిపాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి రాజ్యాధికారి కోసం ఐక్యత సమావేశం జయప్రదం చేయండి



నేరేడుచర్ల, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): ఈనెల 15న హైదరాబాదు కాచిగూడ లోని మున్నూరు కాపు భవన్లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చింతల శ్రీకాంత్ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని, రానున్న శాసనసభ ఎన్నికల్లో బీసీలు అధికారం కోసం ప్రయత్నం చేసి పాలకులు కావాలని, అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 56 శాతం సీట్లు కేటాయించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఐక్య వేదిక ద్వారా ఎన్నికైన శాసన సభ్యులు బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కొరకు దశాబ్దాల తరబడి బీసీ సంక్షేమ సంఘం పోరాడుతున్నప్పటికీ పాలకులు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. కేంద్రంలో బీసీలకు బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి త్వరలో చేపట్టనున్న జనగణలలో కులగణన చేపట్టి బీసీల సామాజిక, ఆర్థిక రాజకీయ స్థితిగతులను పరిశీలన చేసి బీసీల అభ్యర్థులకు పాలకులు చేపట్టాల్సిన పలు అంశాల పై పార్లమెంట్ లో చర్చించి పాలకులు ఆలోచన చేయాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం సమావేశానికి జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ మోదేపల్లి కృష్ణమాచారి లు తదితరులు హాజరవుతున్నరని, సకాలంలో బీసీ రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# బిఆర్ఎస్ లో చేరిన వివిధ పార్టీలకు చెందిన బిసి నాయకులు



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దం శంకరయ్య యాదవ్, 30మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో, గ్రామ శాఖ సమక్షంలో చేరారు. పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీలోని మరిపల్లి నుండి గౌడ సంఘం పెద్దలు నక్క శ్రీధర్ గౌడ్, నక్క బుచ్చయ్య గౌడ్ లతో కలిసి 20మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేరారు.

# పోలీస్ తనిఖీల్లో నగదు పట్టివేత



ఆలేరు, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): ఆలేరు పట్టణంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం పోలీసులు వాహన తనిఖీలో భాగంగా తనిఖీ నిర్వహించారు. ఎస్సై వెంకట శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం

జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన గుంటుపల్లి పరమేశ్వర్ గాజుల వ్యాపారి దసరా పండుగ సందర్భంగా గాజులు కొనడానికి హైదరాబాద్ వెళుతుండగా ఆలేరు చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తనిఖీలో భాగంగా 78 వేల రూపాయలను పరమేశ్వర్ నుండి సీజ్ చేశామని ఎస్సై వెంకట శ్రీనివాస్ తెలిపారు.

# వడ్డీ సొమ్ము ఇవ్వాలని అధికారుల నిర్బంధం

శివ్వంపేట: తాము రుణాలను సకాలంలో చెల్లించామని, ప్రభుత్వం వడ్డీ బకాయిలు విడుదల చేసినా అధికారులు ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్వయం సహాయక సంఘాల మహిళలు ధర్నాకు దిగారు.గ్రామానికి వచ్చిన అధికారులను కార్యాలయంలో గంటన్నర పాటు నిర్బంధించారు. వడ్డీ సొమ్ము ఇవ్వకుండా, అధికారులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని శివ్వంపేటకు చెందిన మహిళా సంఘాల సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లా ఫైనాన్స్ డీపీఎం సురేశ్, సీబీవో ఆడిటర్ నాగరాజు, బ్యాంకు లింకేజీ అధికారి వెంకటేశ్వర్లు, శివ్వంపేట ఏపీఎం వెంకటేశ్వర్లు బుధవారం గ్రామానికి వచ్చారు. వీరిని లోపలే ఉంచి, కార్యాలయానికి మహిళలు తాళం వేసి ఆందోళన చేపట్టారు.రుణాలను పూర్తిగా చెల్లించినా గతంలో విధులు నిర్వహించిన సిబ్బంది తమను మోసం చేశారని ఆరోపించారు. అధికారులు నచ్చజెప్పడంతో తాళం తీశారు. అనంతరం వారు సంఘాల సభ్యులతో చర్చించి, గతంలో పనిచేసిన సిబ్బంది తొలగించామని, 18 గ్రూపులకు చెందిన సుమారు రూ.3లక్షలు బకాయిలు ఉన్నాయని, రికవరీ చేయాల్సి ఉందన్నారు. గతంలో రుణాలు చెల్లించిన రసీదులను పరిశీలించి వడ్డీ సొమ్ము అందిస్తామని మహిళలకు తెలిపారు.

# ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హెూల్ మూత

నల్గొండ ని నల్గొండ పాతబస్తీ నుంచి మునుగోడు వైపు వెళ్లే మార్గంలో ప్రయాణం ఇబ్బంది కరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారి విస్తరణ పనులు నిలిచిపోయాయి. ఏడాది కింద రూ.4.5 కోట్లతో ప్రారంభించిన పనులు స్టార్ ఫంక్షన్ హాల్ నుంచి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వరకు అసంపూర్తిగా వదిలేశారు. ఈ రోడ్డు విస్తరణ కోసం ఇరువైపులా ఇళ్లను కూల్చివేశారు. యూజీడీ పైపులైన్లు ధ్వంసం కావడంతో వాటికి మరమ్మతులు పూర్తి చేశారు. అయినా రోడ్డు పనులు పట్టాలెక్కలేదు. రోడ్డు విస్తరణ కోసం పాత సీసీ రోడ్డును తవ్వేయడంతో గుంతలుగా మిగిలాయి.దీంతో నెల రోజులుగా ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తరచూ వాహనదారులు అదుపు తప్పి కింద పడిపోతున్నారు. రోడ్డు విస్తరణలో పాత మురుగు కాల్వలు తొలగించడంతో స్థానికులు వృథా జలాలను, మురుగు నీళ్లను రోడ్లపై వదిలేస్తున్నారు. దీంతో రోడ్డు చిత్తడిగా, బురదమయంగా మారుతోంది.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

నంగునూరు : నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారాయి. చిన్న చిన్న సమస్యలు ఏర్పడినప్పుడు వాటి నుంచి వచ్చే మిరుగులతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లేదారిలో రోడ్డు పక్కనే చేతికందే ఎత్తులో కంచె లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేశారు. దీనిపక్క నుంచే విద్యార్థులు వెళ్తుంటారు. దానిచుట్టూ కంచె ఏర్పాటుచేయాలని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయిందని గ్రామస్థులు వాపోయారు. అలాగే వెంకటాపూర్ నుంచి కోనాయిపల్లి వెళ్లే రోడ్డులో రోడ్డు పక్కనే ట్రాన్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. నంగునూరు నుంచి జాలపల్లికి వెళ్లే రోడ్డులోని పెద్దవానిబండ బండ సమీపంలో, గాంధీ విగ్రహం దగ్గర ఇళ్ల మధ్యలో రక్షణ లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేశారు.

# వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న రాజశేఖర్ రెడ్డి

వలిగొండ, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): వలిగొండ మండల కేంద్రానికి చెందిన కౌకుంట్ల రాజశేఖర్ రెడ్డి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చురుగ్గా పాల్గొని తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అవినీతి పాలనను ప్రజలకు తెలియజేస్తూ అదేవిధంగా గతంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వైయస్ ఆర్ పార్టీలో తనదైన శైలిలో కృషిచేసి నేడు వై.ఎస్.ఆర్ తెలంగాణ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శర్మిల అక్క ఆశీర్వదించి భువనగిరి టికెట్ నాకు కేటాయిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటానని అన్నారు. అంతేకాకుండా వైఎస్ఆర్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కరకాల రమేష్,



జినికుంట్ల వెంకటేష్, గడ్డం భాస్కర్ గౌడ్, అఖిల్, సందీప్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఏమి జరిగిన జగన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## – తెలంగాణ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సితార వెంకటేశ్వర్లు



పెబ్బేరు, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): చంద్రబాబుకు ఏదైనా జరిగితే కర్త, ఖర్మ, క్రియ అంతా జగన్ ప్రభుత్వానిదే అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సితార వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపారని, 34 రోజులుగా జైల్లో చంద్రబాబు, ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చంద్రబాబు ఆరోగ్యం భద్రత విషయంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పుడు చంద్రబాబు అనారోగ్యం బారిన పడ్డారన్నారు. చంద్రబాబుకున్న స్కిన్ ప్రాబ్లం వల్ల ఏసీ తప్పనిసరి అని అన్నారు. కనీసం వేన్నీళ్లు కూడా ఇవ్వడం లేదన్నారు. డీహైడ్రేషన్, స్కిన్ ప్రాబ్లం వల్ల చంద్రబాబు ఆరోగ్యం ప్రమాదంలో పడిందని చెప్పారు. డీహైడ్రేషన్, దద్దుర్లు, స్కిన్ ఎలర్జీలతో ఆయన బాధపడుతుంటే సీఎం జగన్మోహన రెడ్డి సామర్లకోట సభలో వెటకారం చేయడం అమానవీయం, గర్హనీయం. డీహైడ్రేషన్ గురించి, స్కిన్ ఎలర్జీలపై వారం రోజుల క్రితమే మాజీ సీఎం ఫిర్యాదు చేసినా సరైన చికిత్స అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడాన్ని తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. చంద్రబాబు ప్రాణాలకెటువంటి ముప్పు వాటిల్లినా సీఎం జగన్మోహన రెడ్డే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సితార వెంకటేశ్వర్లు అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సుంకరి నాగరాజు నియామకం

నేరేడుచర్ల, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): మాజీ టీపీసీసీ అధ్యక్షుడు, నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం మండల, గ్రామ కమీటీలో బాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకట్ రెడ్డి నేరేడుచెర్ల మండలం, బక్కయ్య గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుంకరి నాగరాజు ను, ఉపాధ్యక్షుడిగా పావనగుండ్ల శేషాచారి, ప్రధాన కార్యదర్శిగా కర్ణం యాదగిరి నియమించారు. అనంతరం సుంకరి నాగరాజు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నేరేడుచెర్ల మండలంలో అధిక మెజారిటీ తెచ్చి ఉత్తమ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపుకు కృషి చేస్తానని, నన్ను గ్రామ శాఖ అధ్యక్షుడు గా నియమించిన మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావు, కౌన్సిలర్ నాగయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో యస్కె రంజాన్, నాగుల్ మీరా, సాయిరాం, పి. సైదులు, శ్రీనయ్య, యస్.సైదులు, కిత కోటయ్య, కిత సత్యం, సత్యనారాయణ. కె.కొండయ్య, కె. మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విమలక్క నిర్వహించే బహుజన బతుకమ్మ సంబరాలు

## – పాల్గొని విజయవంతం చేద్దాం
## – ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శ్రీనివాస్ రాసూరి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాన్ని తెలియజేస్తు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిందని ప్రముఖ మిమిక్రీ కళాకారుడు శ్రీనివాస్ రాసూరి గుర్తుచేశారు. పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాస్ రాసూరి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రతి ఊరు–ఊర, వాడ–వాడల ఘనంగా నిర్వహించాలి. తెలంగాణ లో పుట్టిన బతుకమ్మ సంప్రదాయం ప్రపంచం నలు మూలల బతుకమ్మ పండుగ జరుపుకునే స్థాయికి చేరింది. గత ప్రభుత్వాలలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు మరుగున పడ్డాయి ప్రత్యేక రాష్టం ఏర్పడిన తర్వాత కనుమరుగు అవుతున్న బతుకమ్మ పండగను అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య జీవం పోస్తుంది బహుజన బతుకమ్మ పండుగ ద్వారా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్తుంది, పువ్వులను గుడిలో పూజలకు మాత్రమే కాదు, పువ్వులను కూడా దేవతగా పూజించే సాంస్కృతీ ఒక తెలంగాణ లో మాత్రమే ఉంది. సకల సంపదలు గల తెలంగాణ లో సకల జనులు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆడపడుచులు సంతోషంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ, విద్యార్థులు పాఠశాలల్లో, కాలేజిలల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవాలి. ఇతర ప్రాంతాల వారికి బతుకమ్మ ప్రాముఖ్యతను తెలియజెప్పాలి. ప్రకృతి తో మమేకమై అరుణోదయ విమలక్క పాడే పాటలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. మిత్ర రచనతో



విమలక్క పాడిన పూసే పూల కవాతు, రావే రావే బతుకమ్మ రావే పాటలు అశేష జనాధారణ పొందుతున్నాయి. బహుజన బతుకమ్మ పేరుతో ప్రతి సంవత్సరం సరికొత్త అంశము ( థీమ్), కొత్త కొత్త పాటలు, ఈ సారి మద్యం రద్దు – మగువల రక్షణ అనే అంశము తో అరుణోదయ విమలక్క తొమ్మిది రోజులు అరుణోదయ కళా బృందం తో కలిసి తొలి బతుకమ్మను గన్ పార్కు లోని అమరవీరుల స్తూపం వద్ద పెట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వారి పాటలతో బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహిస్తారని శ్రీనివాస్ రాసూరి అన్నారు.

# 50 వేల బారి మెజారిటీతో గెలిపిస్తాం

## – మున్సిపల్ చైర్మన్ వస్పురి

ఆలేరు, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ఆలేరు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్న ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పురి శంకరయ్య శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ చేసిన సంక్షేమ పథకాలే మరొసారి కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి దోహదపడతాయన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మేనిఫెస్టో లో పెట్టనవి కూడా ఇంప్లిమెంట్ చేసి ప్రజలకు ప్రతి ఇంటింటికి ఏదో రకమైన సంక్షేమ ఫలాలు అందేవిధముగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే ఎమ్మెల్యే ప్రతి మనిషికి ప్రతి కార్యకర్తకు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రజాదర్బార్ నిర్వహిస్తూ, ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ప్రతి ఒక్కారిని కలిసి వారి సమస్యను తెలుసుకొని వాటిపై



స్పందిస్తూ పనిచేస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డిని ప్రజలందరూ మరోసారి అత్యధిక మెజారిటీతో గతంలో కంటే ఎక్కువగా 50 వేల భారీ మెజార్టీతో గెలిపించుకుందామని, అలాగే ఎమ్మెల్యే ను మంత్రిగా చేయాలని ప్రజలందరూ నిర్ణయించుకున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, ఆత్మ చైర్మన్ జెల్లీ నరసింహులు. తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లానూతన కలెక్టర్ భారతి హెూలీకేరీ

## – బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా భారతి హెూలీకేరీ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న నూతన జిల్లా పాలనాధికారికి అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్ గా బాధ్యతలుస్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి, డిఆర్ఓ సంగీత, కలెక్టరేట్ ఏఓ ప్రమీల, కలెక్టర్ కు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

## – ఈ ఎన్నికల్లో దండెం రాంరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం
## – కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని తార కన్వెన్షన్ లో శుక్రవారం రోజు మధ్యాహ్నం 12గం.లకు ఇబ్రహీంపట్నం టీపీసీసీ కార్యదర్శి,ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన 50 మందికి పైగా నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్బంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లను ప్రతి గడపకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పండల రమేష్ గౌడ్, దండెం నర్సింహ రెడ్డి, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ దండెం కృష్ణా రెడ్డి, హుస్సేన్ భాయ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హతిరామ్, అబ్దుల్లాపూర్ మెట్ మండలం సేవాదళ్ చైర్మన్ కందుకూరి మల్లారెడ్డి, శ్రీనివాస్, విట్టల్, సురకంటి



రాజశేఖర్ రెడ్డి, గోపాల్, శంకర్, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నర్సింగ్, పండుగుల రాము, పండుగుల సత్యనారాయణ, గాదె శేకర్, లింగం, శ్యామ్ ముదిరాజ్, వార్డు మెంబర్ కాంటేకర్ రాహుల్, ఏర్పుల శేకర్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, సేవాదళ్ చైర్మన్ రాంబాబు, మధు, సాయి, నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, నాలుగు మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

# భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా జెండగే హనుమంత్ కొడింబా

## – శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరణ
## – స్వాగతం పలికిన అధికారులు



భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా జెండగే హనుమంత్ కొడింబా నియమితులయ్యారు. జాతీయ ఎన్నికల కమిషన్ నిర్ణయం మేరకు రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ల ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల ప్రక్రియ సందర్భంగా నూతన కలెక్టర్ ల నియామకం కోసం ఒక్క ప్రదేశానికి ముగ్గురి పేర్లు పరిశీలనకు పంపిన అనంతరం జిల్లా నూతన కలెక్టర్ గా జెడంగే హనుమత్ కోడింబా ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, శుక్రవారం సాయంత్రం ఆయన జిల్లా సమీకృత భవనం పరిపాలన విభాగం కి చేరుకుని బాధ్యతలు చేపట్టారు. నూతనంగా వచ్చిన కలెక్టర్ జిల్లా స్థానిక సంస్థల





అదనపు కలెక్టర్లు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, ఏసీపీలు వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు కలెక్టర్ కు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.

# రామన్నపేట లో పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి

## – పాటిల్ హేమంత్ కేశవ్

నకరేకల్ ప్రతినిధి, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): నకిరేకల్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ , ఐఏఎస్ రామన్నపేట మండలాన్ని సందర్శించినారు. మండల యొక్క బార్డర్ ప్రాంతాన్ని మరియు తుమ్మలగూడెం లోని పోలింగ్ స్టేషన్ బిల్డింగు అందులో ఉన్నటువంటి లైట్లు టాయిలెట్లు ఫ్యాన్లు మరి ఇతరత్రా సౌకర్యాలను పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి ప్రజలకు మాట్లాడుతూ అందరూ కూడా తమ తమ ఓటు హక్కును వినియోగపరుచుకోవాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో రామన్నపేట మండల తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో జి జలంధ్దర్ రెడ్డి,




పంచాయతీ కార్యదర్శి ఎండి రసూల్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలి

## – ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
## – చిట్యాల ఎస్ఐ రవి హెచ్చరిక



చిట్యాల, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో సంఘం ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చిట్యాల ఎస్ఐ తెలిపారు. చిన్నకాపర్తి గ్రామములో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు స్వేచ్ఛావిత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలనీ తెలిపినారు. ఎలక్షన్ కోడ్ అమలు దృష్య సోషల్ మీడియా లో అనగా మీమీ గ్రామాల, మండలాల వాట్సప్ గ్రూప్, ఫేస్ బుక్ లలో ఇతరులను రెచ్చగొట్టే సమాచారాన్ని క్రియేట్ చేసి ఫార్వార్డ్ చేసిన గ్రూప్ అడ్మిన్ లపై సంబందిత వ్యక్తుల పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# భగీరథ నీళ్లు రావట్లే

## – అధికారులేమో పట్టించుకోవట్లే

పెబ్బేరు, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు.దీంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ట్యాంకర్ ద్వారా ఇంటింటికి నీళ్లు సరఫరా చేయడం లేదు. గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులకు చెబితే పట్టించుకోవట్లదేని ఆరోపించారు. దీంతో ప్రజల కష్టాలు చూడలేక ట్యాంకర్ ద్వారా నీళ్ల సరఫరా చేయాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికులు ఈ పనిలోనే నిమగ్నమయ్యామని చెపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి



భగీరథ నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే మిషన్ భగీరథ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ట్యాంకర్ ద్వారా నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శివశంకర్

ఆలేరు, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండ్రాజ్ శివశంకర్ ను నియమిస్తూ శుక్రవారం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ రాష్ట్ర కార్యదర్శి యనగండ్ల సుధాకర్ శివశంకర్ కు నియామక పత్రం అందజేశారు. సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ పార్టీని అధికారంలోకి తేవడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్రే అజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉట్కూరి సురేష్ గౌడ్, చిన్నం రాజు, నీరటి సందీప్, నల్లమాస రమేష్, భీమగాని సాయిరాం, ముద్దేపాక వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు షేర్ చేయొద్దు

**– ఎస్ఐ ఎస్.లక్ష్మయ్య హెచ్చరిక జారీ**



రామన్నపేట, అక్టోబర్ 13(తీన్మార్ న్యూస్): ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వివాదా స్పద పోస్టులు సోషల్ మీడియా ద్వారా షేర్ చేయొద్దని ఎస్ఐ ఎస్.లక్ష్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రాజకీయ పార్టీలపై వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలు చేస్తే నాన్ బెయిల్ బుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ గ్రూపులపై ఇతర వ్యక్తులు గాని పార్టీలను రెచ్చగొట్టేవిధంగా, కించపరిచే విధంగా, అవమానపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని గ్రూప్ అడ్మిన్ లు అందరూ మీ మీ గ్రూపులలోని సభ్యుల గురించి తెలుసుకొని, పై విధమైన చర్యలకు ఎవరైనా పాల్పడే అవకాశం ఉంటే అలాంటి వారిని గ్రూప్ నుంచి తొలగించాలని, లేనియెడల వాళ్ళు చేసే చర్యలకు అడ్మిన్ బాధ్యత వహించాల్సి వస్తుందనీ స్థానిక ఎస్ఐ లక్ష్మయ్య పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరికలు



ఎటునాగారం, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): టీఎస్ రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డితో కలిసి ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి బిఆర్ఎస్ లో చేరిన ఎటునాగారం మండలం దొడ్ల కొత్తూరు గ్రామం నుండి సబ్కా భరత్, మాడవి సమ్మయ్య, శ్యాముల సంబు, పూనెం సమ్మయ్య, సోయం మహేష్, మోడియం సోమయ్య, తాటి నారాయణ వారికి కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే జ్యోతి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాను అని తెలియజేశారు కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతి ఒక్కరు టిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వడం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆంటీ గొప్ప గొప్ప పథకాలతో మన ములుగు నియోజకవర్గాకి మల్లంపల్లిమండలం, ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్, ఇవ్వడం కెసిఆర్ కి ఎంతో రుణపడి ఉంటాము అని అన్నారు. అభివృద్ధి పదంలో ముందుకు నడుపుతున్న కెసిఆర్ కి కృతజ్ఞతలు చెప్పారు. ములుగు మరింత అభివృద్ధి చెందాలి అంటే కారు ఓటు వేసి నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నాను అని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, దొడ్ల కొత్తూరు యూత్ అధ్యక్షుడు భూక్య రాజేష్,వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు పార్టీలు సహకరించాలి

**– పసర ఎస్సై షేక్ మస్తాన్**

గోవిందరావుపేట, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్ ఆవరణలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఐ షేక్ మస్తాన్ ఒక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మస్తాన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృశ్య ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి వివరించటం జరిగింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు నిర్వహించుటకు గాను ముందస్తు పెర్మిషన్ తీసుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాలు, మసీదులు , ఆలయాలు ఇతర ప్రభుత్వా స్థలాల్లో ఎటువంటి సమావేశాలు నిర్వహించారాదు.రాత్రి 10 నుండి ఉదయం 06 వరకు ఎటువంటి ర్యాలి గాని, సమావేశాలు గాని పెట్టుకోరాదు. ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పై నిఘా ఉంటుంది కావున ఎవరు అనుచిత పోస్టు కానీ ,కామెంట్స్ కానీ పెట్టరాదు. వాట్సాప్ గ్రూప్ లో తప్పుడు రాజకీయ పోస్ట్స్, చర్చలు నిషేదించబడును ఒకవేళ అలా ఏమైనా జరిగితే అడ్మిన్ పూర్తి భాద్యత వహించ వలసి ఉంటుందన్నారు.ఈ విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమ నిభందనలు ప్రకారం నడుచుకోవాలని ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి విజ్ఞప్తి చేశారు. నిబంధనను అధిక్రమిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.



# సభకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకుంటాం. ఎంపీడీవో



ధర్మసాగర్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): మండల సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల నుండి హాజరుకాని అధికారులపై నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో జవహర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం వైస్ ఎంపీపీ బండారి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి పిట్టల శ్రీలత, తాసిల్దార్ సదానందం, ఎంపీడీవో జోహార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పిట్టల శ్రీలత మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో మట్టి మాఫియా జరుగుతున్నాయని, వార్తల కథనాల ప్రకారం మైనింగ్ అధికారులను వారి ఆగడాలకు టూతూ మంత్రంగా వ్యవహరించడం పట్ల అసహ నాన్ని వ్యక్తం చేశారు.ఇలాంటి చర్యలు మళ్లీ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.

మహిళ పొదుపు సంఘాలలో నెలకొనియున్న ఆవుకతవకలను, పొదుపు లో చెల్లించడంలో సక్రమంగా అందడం లేదని మా దృష్టికి రావడం జరిగిందని, వాటిని వెంటనే చెల్లించేందుకు సత్వర నిర్ణయాలు తీసుకోవాలని మహిళా సంఘాలలో మరికొన్ని అంశాలపై తగిన అవకతవకలను చేసి సరి చేయాలని ఏపిఎం అనితకు సూచించారు. పలు గ్రామాలలో మిషన్ భగీరథ పైపు లీకేజీలు ఎక్కువ ఉంటున్నాయని,వాటిని త్వరితగతిన పరిష్కరించాలని మిషన్ భగీరథ అధికారులకు అనంతరం ఎంపీడీవో జోహార్రెడ్డి మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం దాదాపు 20 రోజుల ముందు నుంచి సమాచారాన్ని అందించిన మీద శాఖల శాఖలపై అధికారులు రాకపోవడం చాలా విచారకరమని మండిపడ్డారు. ఎన్నికల కోడ్ సందర్భంగా ప్రతి ఒక్కరు విధిగా తమ విధులు నిర్వహించే ందుకు సమాయత్తం కావలసిన సమయంలో వారు వారి శాఖల్లోని అంశాలను తెలియజేయకపోవడం పట్ల అభివృద్ధి కుంటుపడుతుందని ఆరోపించారు. అధికారులు ప్రజా ప్రతినిధులతో మమేకమే ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని ఇలాంటివి మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మీద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనాలోచితంగా నిర్మాణాలు.. ప్రజాధనం వృథా!

వరంగల్ :నిబంధనల ప్రకారం స్మార్ట్ సిటీ రోడ్లకు డివైడర్లు ఉండాలి. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేయాలి. రోడ్డు వేసిన కొన్ని రోజుల్లోనే డివైడర్‌ను మళ్లీ కూల్చేస్తున్నారు. ఇది చూసిన జనం 'హవ్వా! ఇదేం విడ్డూరం. మొన్ననే రోడ్డు వేసి మళ్లీ ఇంతలోనే డివైడర్‌ను తొలగిస్తున్నారేంటి' అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. నగరంలో బల్దియా చేపడుతున్న పలు పనులు అనాలోచితంగా ఉంటున్నాయి. నిర్మాణాలు చేపట్టడం, వెంటనే అవి స్థానిక అవసరాలకు సరిపోవడం లేదంటూ కూల్చేయడం పరిపాటిగా మారింది. ఈ క్రమంలో రూ.కోట్ల ప్రజాధనం వృథా అవుతున్నా అధికారులు తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. వరంగల్‌లో రూ.72 కోట్లతో స్మార్ట్‌సిటీ రహదారులను నిర్మించారు. అందులో ఒకటి పోచమ్మమైదాన్ నుంచి జేపీఎన్ రోడ్డు వరకు ఉన్న దారి. మూడు నాలుగు రోజులుగా రాత్రి వేళ డివైడర్‌ను జేసీబీలు పెట్టి వేగంగా తొలగిస్తున్నారు. కొందరు వ్యాపారులకు అనుకూలంగా లేదని ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. విభాగినులు కట్టి ఇలా తొలగించడం వల్ల ప్రజాధనం రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షలు మట్టి పాలయ్యింది. నిర్మాణాలు చేయడం, తర్వాత వాటిని కూల్చేయడం ఇదేం కొత్త కాదు.. వరంగల్‌లో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ విషయంలో యథేచ్ఛగా డిజైన్లు మార్చేశారు. అండర్ గ్రౌండ్ డక్ట్ డ్రైనేజీ నిర్మించాలి.

# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా, రాబోయే అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ఖర్చుల నమోదు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా మాట్లాడుతూ పారదర్శకంగా ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు కల్పిస్తూ ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, ప్రతి అభ్యర్థి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గానికి అభ్యర్థి ఎన్నికల ఖర్చు వేయడం గరిష్ట పరిమితి రూ.40లక్షలుగా నిర్ధారించిందని, అభ్యర్థి నామినేషన్ వేసినప్పటి నుండి కౌంటింగ్ రోజు వరకు చేసే ప్రతి ఖర్చును అభ్యర్థి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 9న ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిందని, అభ్యర్థులు నామినేషన్ వేసే వరకు ప్రచారానికి వినియోగించే డబ్బును పార్టీ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, వాటి వివరాలను సైతం ఎన్నికలు ముగిసిన 70 రోజులలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసినప్పటి నుండి అభ్యర్థి ఎన్నికల కోసం చేసే ఖర్చులకు ప్రత్యేకమైన బ్యాంక్ ఖాతా ప్రారంభించాల్సి ఉంటుందని, అందులో నుండి మాత్రమే ఎన్నికల ఖర్చులు చేయాలని, వీటిని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల బృందాలు నిశితంగా పరిశీలిస్తాయని అన్నారు. రాబోయే రోజులలో జిల్లాలో జరిగే రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు పంపిణీ, విఐపిలు పాల్గొనే బహిరంగ సభలు వాటికి అయ్యే వివరాలను నిషితంగా పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అభ్యర్థి ఖాతాలో నమోదు చేస్తామని, జిల్లాలో ఉన్న ప్రింటర్లు జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించకుండా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి ప్రింటింగ్ చేయడానికి వీలులేదని, ఎన్నికల ఫ్లెక్సీలపై ఎవరు ముద్రిస్తున్నారో వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ప్రింట్ చేయాలని అన్నారు.




# వాజేడులో నలుగురు మావోయిస్టు కొరియర్లు అరెస్ట్



వాజేడు, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): మావోయిస్టులకు సహకరిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన ములుగు జిల్లా వాజేడు మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. వాజేడు, వెంకటాపురం మండలాల సిఐ బండారు కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు కార్యకలాపాలు తెలంగాణ, ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దులో ఉధృతం అవుతున్న నేపథ్యంలో వాటిని అణిచివేసేందుకు నిత్యం ములుగు జిల్లా పోలీసులు పక్కా సమాచారంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సిఐ బండారు కుమార్, వాజేడు ఎస్సై చావళ్ళ వెంకటేశ్వరావు, 39 బెటాలియన్ సిఆర్‌పిఎఫ్ క్యాంప్ టీం 1 కలిసి మండలంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏటూరునాగారం నుండి ద్విచక్ర వాహనాలపై నలుగురు వ్యక్తులు కడారి యాదగిరి, కలకోట ప్రభాకర్, శివరాత్రి పవన్ కళ్యాణ్, ఎల్మకంటి మహేష్ (తీగారం గ్రామం, జాఫర్‌ఘడ్ మండలం, జనగాం జిల్లా)లు పోలీసులను చూసి ద్విచక్ర వాహనాలను వెనక్కి తిప్పి పారిపోయేందుకు ప్రయత్నించగా అనుమానం వచ్చిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వ్యక్తుల వద్ద ఉన్న సంచులను తనిఖీ చేయగా అందులో పేలుడు పదార్థాలైన జిలెటిన్ స్టిక్స్, ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన విప్లవ సాహిత్య పుస్తకాలు కనిపించడంతో అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. కడారి యాదగిరి, కలకోట ప్రభాకర్ గత 20, 25 సంవత్సారాల క్రితం పీపుల్స్ వార్ గ్రూప్ దళ సభ్యులుగా పనిస్తున్న క్రమంలో పోలీసులు అరెస్టు చేసినట్లు జైలుకు వెళ్ళి వచ్చి గత కొంత కాలంగా ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులైన బడే చిక్కరావు అలియాస్ దామోదర్‌కు కొరియర్‌లుగా పని చేస్తున్నారని ఈ క్రమంలో వీరు ఇద్దరు కలిసి దామోదర్, మరికొంత మంది దళ సభ్యుల ఆదేశాల మేరకు మావోయిస్టు పార్టీలో చేరడానికి ఆసక్తి గల కొత్త వ్యక్తులు శివరాత్రి పవన్ కళ్యాణ్, ఎల్మకంటి మహేష్ లకు మాయ మాటలు చెప్పి మావోయిస్టు భావ జలాలను వివరించి వారిని ప్రేరేపించి పార్టీలో చేర్పించడానికి తీసుకుని వెళుతున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీ వారికి సహకరించవద్దని అన్నారు.

# దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని మోసం చేసిన మంత్రి మల్లారెడ్డి

జవహర్ నగర్, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇల్లు లేని నిరుపేద దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను 5 శాతం కేటాయిస్తానని చెప్పి లికిత పూర్వకంగా హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా 65 మందికి వెరిఫికేషన్ కూడా చేయడం జరిగింది, 2018 సంవత్సరం మొన్నటి వరకు కూడా మంత్రి మల్లారెడ్డి బాధ్యత నాదే అంటూ మమ్మల్ని మోసం చేశారని టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మోనార్ దుర్గాప్రసాద్ మండిపడ్డారు. నిన్న మొన్నటి వరకు మంత్రి మల్లారెడ్డి బాధ్యత నాదే అని ఇప్పుడు ముఖం చాట్ చేయడం చాలా బాధగా ఉందని దివ్యాంగుల అందరూ కన్నీరు మున్నీరై విలపించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ మంత్రి మల్లారెడ్డి హెచ్చరిస్తూ 20 వేలకు పైగా దివ్యాంగులు మేము ఉన్నామని మా కుటుంబాలు 70 వేలకు పైగా ఓట్లు ఉన్నాయని మేము తలుచుకుంటే ఎన్నికల్లో మా సత్తా ఏమిటో చూపిస్తామని మంత్రి మల్లారెడ్డికి వార్నింగ్ ఇచ్చారు. దివ్యాంగుల స్థితిగతులు అధికారులు పరిగణలోకి తీసుకోవాలని రిక్వెస్ట్ చేశారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షుడు బిక్షపతి గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీధర్, వంగ శ్రీనివాసరెడ్డి, రాము, ధనరాజ్, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు



# ఎస్ఏలను రిలీవ్ చేయాలి

**– టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్**




హనుమకొండ, అక్టోబర్ 13 (తీన్మార్ న్యూస్): ఇటీవల జరిగిన టీచర్ల బదిలీల్లో ఉత్తర్వులు పొందిన స్కూల్ అసిస్టెంట్లను వెంటనే రిలీవ్ చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో గురువారం హనుమకొండ, వరంగల్ జిల్లాల స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడు తూ.. కొందరు స్వార్థపరుల వల్ల ఆగిన బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు దివంగత నాగటి నారాయణ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.సోమశేఖర్, కె.రంజిత్‌కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు విద్యాదేవి, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు ఎం.సదాశివరెడ్డి, పెండెం రాజు, తాటికాయల కుమార్, బాధ్యులు సదానంద్, రవీందర్‌రాజు, మేకరి దామోదర్, డి.కిరణ్‌కుమార్, సుజన్ ప్రసాద్‌రావు, జ్యోతి, కుమారస్వామి, కరుణాకర్ పాల్గొన్నారు.

# నాయకుల అండ.. ఆగని దందా?

గద్వాల: గద్వాల మండలం కృష్ణానదీతీర ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ఓ రెవెన్యూ ఉద్యోగి జిల్లా కేంద్రంలో ఎర్రమట్టికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని మట్టి తవ్వకాలకు తెరతీశారు. ఈయనకు అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి అనుచరుల అండదండలు ఉండటంతో గద్వాల, బీరెల్లి రోడ్డులోములకలపల్లి, తెలుగోనుపల్లి గ్రామాల శివారు వ్యవసాయ పొలాల మధ్య ఎర్రమట్టి తవ్వకాలు చేపట్టారు. తమ భూములు వ్యవసాయయోగ్యంగా లేవని, వాటిని చదును చేసుకునే నిమిత్తం మట్టి తవ్వకాలకు అనుమతులివ్వాలని ఆ ఉద్యోగి కుటుంబ సభ్యులతో గద్వాల రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేయించారని, అధికారులు వీటికి అనుమతులు ఇవ్వలేదని సమాచారం.



# తీరని మెట్టప్రాంతం రైతుల కష్టాలు



చొప్పదండి :ఆపై చుక్క నీరు అందని దైన్యం.. ప్రకృతి సైతం కనికరించని వైనం.. వెరసి నీటిబొట్టు లేక చెరువులు, కుంటలు ఏడారిగా మారుతున్నాయి. వాటిలో తుమ్మపొదలతోపాటు పిచ్చిమొక్కలు మొలిచి వెక్కిరిస్తున్నాయి. తలాపునే కాళేశ్వర ప్రాజెక్టుకు సంబంధించిన లక్ష్మీపూర్ గాయత్రి పంప్‌హౌస్, దిగువన ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ఉన్నా.. ఈ ప్రాంతాల్లోని చెరువులకు చుక్క నీరు వచ్చే పరిస్థితి లేదు. నిత్యం నీటి గలగలలు వినిపిస్తున్నా చెంతకు వచ్చే అవకాశంలేకపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. రామడుగు మండలంలోని మోతె ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా 2019 జూన్ 26న రూ.248 కోట్ల అంచనా వ్యయంతో షానగర్ సమీపంలోని వరద కాలువ నుంచి చొప్పదండి, రామడుగు, గంగాధర, పెగడపల్లి మండలాలకు నీటిని తరలిం చేందుకు అప్పటి మంత్రి ఈటల రాజేందర్ నాలుగు తూములను యూటీ(అండర్ టన్నెల్)లను ప్రారంభించారు. నాలుగేళ్ల సమీపిస్తున్నా నేటికీ పనులు మొదలుపెట్టలేదు. మంజూరైన నిధులను వేరే పనులకు వాడుకోవడంతో ఈ సమస్య తలెత్తినట్లు నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. నిర్మాణం పూర్తయితే సుమారు 26 వేల ఎకరాలకు సాగు నీరు అందే అవకాశాలున్నాయి. రామడుగు మండలంలోని సుమారు 20 గ్రామాలు, గంగాధర మండలంలో తాడిజెర్రి, గట్టుభుత్కూర్, పలు గ్రామాలు, చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లి, మల్లన్నపల్లి, మంగళపల్లి, చిట్యాలపల్లి గ్రామాల్లో సాగునీటి వనరులు అడుగంటడంతో రైతుల పరిస్థితి దిక్కుతోచని విధంగా తయారైంది. బావుల్లో సైతం నీరు లేకపోవడంతో తాగునీటికి సైతం ఇబ్బందులు తప్పడంలేదు. కొంత మంది రైతులు బావుల్లో నీరులేక లక్షలాది రూపాయలతో బోర్లు వేసిన నీరు రాకపోవడంతో అప్పుల పాలవుతున్నారు. వరద కాలువ నుంచి తూముల ద్వారా నీటిని ఆయా గ్రామాలకు అందించాలనే సంకల్పంతో ప్రారంభించినప్పటికి నేటికీ పురోగతిలేదు. కేవలం భూసేకరణతోనే పనులు తూతూమంత్రంగా చేసి వదిలేశారు. గతంలో ఏర్పాటు చేసిన రూట్‌మ్యాప్ కాకుండా నిర్మాణం త్వరగా పూర్తి కావాలని కాలువల నిర్మాణ డిజైన్‌లో పలు మార్పులు చేశారు. అయినా పనులు ప్రారంభం కావడంలేదు. మోతె కాలువల నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేశాం. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియను ప్రారంభిస్తున్నాం. పరిహారం చెల్లింపు పూర్తికాగానే పనులు ప్రారం భించేలా చర్యలు తీసుకుంటాం.

# ప్రధాన ఆసుపత్రికి కొత్త వైరస్ తాకిడి



కరీంనగర్ :జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి కొత్త వైరస్ తాకిడి మొదలైంది. ప్రతిరోజు జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగుల్లో ఎక్కువ మంది ఈ కొత్తరకం హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లూయెంజా వైరస్ భారీనపడిన వారే వస్తున్నారు. బాధితులకు అవసరమైన చికిత్స ఆసుపత్రిలో అందుతుండ డంతో ప్రాణంతకమేమీ కాకుండా నాలుగైదు రోజుల్లో తిరిగి ఇంటికి వెళ్తున్నారు. చిన్న,పెద్ద అనే తేడా లేకుండా అందరినీఈ వైరస్ ఇబ్బంది పెడుతుంది. వ్యాధి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటే మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటివరకు వచ్చిన రోగులందరిని పరీక్షించి ఇక్కడే అడ్మిట్ చేసుకొని చికిత్స అందిస్తున్నామని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పేర్కొంటున్నారు. జిల్లా ఆసుపత్రిలో రోజుకి 100కుపైగా ఓపీ వస్తుం డగా ఇందులో 70 నుంచి 80 మంది రోగులు హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లూ యెంజా వైరస్‌తో బాధపడుతున్నవారు ఉంటున్నారు. చిన్నపిల్లల ఓపీ సైతం రోజు 50కిపైగా ఉండగా ఇందులో అడ్మిషన్‌లు పదుల సంఖ్యలో ఉంటున్నాయి. పిల్లలు తీవ్ర జ్వరం, దగ్గుతో బాధపడుతున్నారు. జ్వరంతో బాధపడుతున్న పిల్లలను స్కూల్‌కి పంపించకపోవడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. విద్యాసంస్థల్లో మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రపరచడంతో పాటు విద్యార్థులు తాగుతున్న నీళ్ల విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వైద్యుల పర్యవేక్షణ ఎప్పటి కప్పుడు ఉండడంతో వ్యాధి తీవ్రత తగ్గి త్వరగానే డిశ్చార్జి అవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. వైద్య సిబ్బంది సైతం ఈవైరస్ భారిన పడి చికిత్స తీసుకుంటున్నారు. పిల్లలకు జంక్‌ఫుడ్ అలవాటు చేయకూడదు. వ్యాధి తీవ్రతకు తోడు ఎండకాలం కావడంతో శరీరం తొందరగా డీహైడ్రేట్కి గురవుతుంది. నీళ్లు ఎక్కువగా తాగాలి. పండ్లు తీసుకోవాలి. భయపడాల్సిన అవసరం లేదు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వైరస్ భారీ నుంచి బయటపడొచ్చు. గొంతునొప్పి, జ్వరం, దగ్గు, ఆయాసం, చలి, వాంతులు,తుమ్ములు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. సొంతంగా మందులు వాడకుండా వైద్యుల సూచన మేరకే వాడాలి.

# పశ్చిమాన నీటి కష్టాలు, కదలని ప్రాజెక్టులు




ఒంగోలు, : జిల్లా సమీక్షా మండలి (డీఆర్సీ) సమావేశం ఎట్టకేలకు జరగనుంది. గత సమావేశం జరిగి దాదాపు పదకొండు న్నర నెలలు గడ`వగా ఇప్పటికి కీలక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికా రులకు ఆ సమావేశం గుర్తుకొచ్చింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యవేక్షణలో ప్రతిరెండు మాసాలకు ఒకసారి డీఆర్సీ జరగాలి. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లలో నలుగురు ఇన్‌చార్జి మంత్రులను నియమించగా అందులో తొలి ఇద్దరు ఒక్క సమావేశం కూడా నిర్వహించకుండానే మారారు. మూడో మంత్రి పి.విశ్వరూప్ రెండున్నరేళ్లలో ఐదుసార్లు నిర్వహించారు. ఇక ప్రస్తుత ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున ఏడాది క్రితం నియమి తులు కాగా గతేడాది మే 6న ఇక్కడ డీఆర్సీ సమావేశం నిర్వహిం చారు. ఇప్పటికి కనీసం ఐదుసార్లు జరపాల్సి ఉండగా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రి, అధికార పార్టీ కీలక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదు. ఈ సమావేశం నిర్వహణలో ఉదాసీనత, జిల్లాలో పాలనా వ్యవహారాలు, పథకాల అమలు, అస్తవ్యస్తంపై ఈనెల 9న 'డీఆర్సీ నిర్వీర్యం' శీర్షికన ఆం?ధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో బాధ్యులందరిలోనూ కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో డీఆర్సీ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రకాశం భవన్‌లో ఉదయం పదిగంటలకు ఇన్‌చార్జి మంత్రి నాగార్జున అధ్యక్షతన జరిగే సమావేశానికి కీలక అంశాలపై అధికారులు అజెండా సిద్ధం చేశారు. తాగునీరు, వెలిగొండ ప్రాజెక్టు, హౌసింగ్, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర అంశాలు అందులో ఉన్నాయి. జిల్లా శాశ్వత అభివృద్ధి, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఈ నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యమే కనిపిస్తోంది. అధికారం లోకి వచ్చిన ఏడాదిలో నీరిస్తామన్న వెలిగొండ ప్రాజెక్టు ఎండమావిని తలపిస్తోంది. ఈ ఏడాది అక్టోబరుకు మరో ముహూర్తాన్ని ఇటీవల సీఎం జగన్ ప్రకటించారు. ప్రాజెక్టు పూర్తికి ఇంకా రూ.3,600 కోట్లు అవసరం కాగా ఈ ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.101 కోట్లు కేటాయించారు. ఇక యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ నిర్మాణాలు ప్రారంభం కాలేదు. మార్కాపురం మెడికల్ కాలేజీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిమ్జ్, పారిశ్రామిక కారిడార్ కదలిక లేకపోగా రైల్వే, రోడ్డు ప్రాజెక్టులు అడుగు ముందుకు, మూడడుగులు వెనక్కి అన్న చందంగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామస్థాయిలో నిర్మించ తలపెట్టిన సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ ఇతరత్రా ప్రాధాన్యత భవనాలు ముందుకు సాగడం లేదు. ఉపాధి హామీ పథకం గతంతో పోల్చితే వెనుకంజలో ఉంది. గృహ నిర్మాణం ముందుకు సాగడం లేదు. రెండేళ్లలో ఐదు ముహూర్తాలు మార్చారు. మంజూరు చేసిన 68వేల ఇళ్లలో 12వేలు మించి పూర్తికాకపోగా చాలా కాలనీలు చిట్టడవులను తలపిస్తున్నాయి. పశ్చిమప్రాంత ప్రజలు తాగునీటి కోసం తల్లడిల్లిపోతున్నారు. దాదాపు 150 ఆవాసాల్లో ట్యాంకర్ల నీరే దిక్కుగా ఉండగా ఈ ప్రభుత్వం వచ్చాక నీటి సరఫరా బిల్లులు కూడా ఇవ్వక రూ.132కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో నీటిని సరఫరా చేయడం అధికారులకు భారంగా మారింది. మొత్తంగా అన్ని కీలక అంశాలకు నిధు లు ప్రధాన సమస్యగా కనిపిస్తోంది. పర్యవేక్షణ లోపం మరింతగా ఉంది. ఈ నేపథ్యంలో కీలకమైన డీఆర్సీ సమావేశం జరగనుండగా తూతూమంత్రంగా కాకుండా ఆయా అంశాలపై నిర్దిష్ట చర్యలు ఉండేలా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# 2023-24కు ఉపాధి ప్రణాళిక సిద్ధం



మెదక్:ఉపాధిహామీ పథకం కూలీలకు 2023-24కు కల్పించాల్సిన పనిదినాలను రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు ఖరారు చేశారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పర్యటించి పంచాయతీల వారీగా గుర్తించి తీర్మానాలు చేశారు. ఎంపీడీవోలు, సాంకేతిక, కంప్యూటర్ సహాయకులు, సర్పంచులు అంతా ఈ ప్రక్రియలో భాగస్వామ ులయ్యారు. గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 40.45 లక్షల పనిదినాలకు 40.61 లక్షలు పూర్తి చేశారు. అత్యధికంగా శివ్వంపేట మండలంలో 3.10 లక్షలు, ఉమ్మడి వెల్దుర్తి మండలంలో 3.12 లక్షలు, అత్యల్పంగా నార్సింగిలో 1.18 లక్షల పనిదినాలు కల్పించారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 1,296 మందికి కొత్తగా జాబ్‌కార్డులు అందజే శారు. చేసిన పనులకు ఇప్పటి వరకు రూ.69 కోట్లు కూలీలకు ఖర్చు చేయగా, సామగ్రికి రూ.20.73 కోట్లు ఖర్చయ్యాయి. పనిలోకి వచ్చిన వారికి రూ.257 చెల్లించాలని నిర్ణయించగా, ప్రస్తుతం సగటున రూ.170 లభిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి 47.18 లక్షల పనిదినాలు ఖరారయ్యాయి. అత్యధికంగా శివ్వంపేట మండలంలో 3.16 లక్షల పనిది నాలు కల్పించాలనేది లక్ష్యాన్ని విధించారు. పాపన్నపేటలో 3.10 లక్షలు, చిన్నశంకరంపేటలో 2.97 లక్షలు, కౌడిపల్లిలో 2.92 లక్షలు, అల్లాదుర్గంలో 1.51, చేగుంటలో 2.70, చిలప్‌చెడ్‌లో 1.88, హవేలిఘనపూర్‌లో 2.71, కొల్చారంలో 2.52, మనోహరాబాద్‌లో 1.59, మెదక్‌లో 1.84, నర్సాపూర్‌లో 2.75, నార్సింగిలో 1.31, నిజాంపేటలో 1.64, రామాయంపేటలో 2.30, రేగోడ్‌లో 1.75, పెద్దశంక రంపేటలో 2.80, ఉమ్మడి వెల్దుర్తి మండలంలో 2.85 లక్షల పనిదినాలను లక్ష్యంగా నిర్ణయించారు.

# వేరుసెనగ రైతులకు గరిష్ఠ ధర బెంగ



సూర్యాపేట: సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో వేరుసెనగ ధర తగ్గుతూ.. పెరుగుతూ ఉంది. గత రెండ్రోజులుగా గరిష్ఠంగా రూ.5,163 పలికింది మార్కెట్‌కు 15 బస్తాల వేరుసెనగ వచ్చింది. అధికారులు ఉత్పత్తులను పరిశీలించి గరిష్ఠ ధర రూ.రూ.8119లుగా నిర్ణయించారు. మాత్రం భారీగా తగ్గిపోయింది. కనిష్ఠ, గరిష్ఠ వెల రూ.4692కే పరిమితమైంది. రెండ్రోజులకోసారి ఇలా వెల పడిపోతూ అప్పుడప్పుడు పెరుగుతుండటంతో వేరుసెనగ రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ధర వ్యత్యాసం రూ.2,956లకు పైగా ఉంటుండటంతో దిగులు చెందుతున్నారు. ఐదురోజుల క్రితం కోదాడ మండలం కాపుగల్లుకు చెందిన రైతు రూ.2వేల రవాణా ఖర్చు భరించి 60 బస్తాల వేరుసెనగ కాయలను మార్కెట్‌కు తీసుకొచ్చారు. కమీషన్‌దారే రైతుకు ఫోన్ చేసి మరీ రప్పించారు. తీరా మార్కెట్‌కు వచ్చిన తర్వాత రూ.6669 ధరగా నిర్ణయించారు. దీంతో ఒక్కసారిగా ఆ రైతు కంగుతిన్నాడు. తమ గ్రామంలో గ్రామస్థులు కిలో రూ.80 చొప్పున అడిగినా విక్రయించలేదని వాపోయాడు. చేసేది లేక సరకును తిరిగి ఇంటికి తీసుకెళ్లారు. ధరల హెచ్చుతగ్గులతో ఆరుగాలం కష్టపడి పండించిన కర్షకులు నిరాశకు గురవుతున్నారు. 3, 8, 15 తేదీల్లోనే వేరుసెనగకు గరిష్ఠ వెల పెరగగా మిగతా తేదీల్లో అమాంతం తగ్గింది. ధరలు దోబూచులాడుతుండటంతో మార్కెట్‌కు వేరుసెనగ పంట తీసుకొచ్చేందుకు అన్నదాతలు తర్జనభర్జన పడుతున్నారు.

# సంతకు.. తప్పని చింత!





కోస్గి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పథకానికి అనుసంధానం చేస్తోంది. ఇలా ప్రతి పథకానికి అనుసంధానం చేయడంతో కూలీలకు చేతినిండా పని లభించే అవకాశం కల్గుతుంది. ఇప్పటికే వ్యవసాయం, హరితహారం, మిషన్ కాకతీయ, రోడ్ల నిర్మాణం, పశువుల పాకలు, ఫాం పాండ్లు, చెత్త డంపింగ్ యార్డులు, పంచాయతీ భవనాలు, శౌచాలయాలు, వైకుంఠధామాలు, ఇలా పలు రకాల ప్రయోజనం కలిగే సౌకర్యాల కల్పనకు అవకాశం కల్పిస్తుంది. వారంతపు సంతల్లో సరైన సౌకర్యాలు లేక వ్యాపారులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇందుకు సంతల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ద్వారా నిధుల కేటాయింపు చేస్తోంది. సంత ఏర్పాటుకు స్థలాలను సేకరించడంలో గ్రామపంచాయతీల నిర్లక్ష్యం, అధికారులు అలసత్వం ప్రదర్శించడంతో జిల్లాలో ఎక్కడా సంతలు అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో సౌకర్యాల కల్పన మరుగున పడింది. గ్రామాల్లో సంతలు (అంగళ్లు) నిర్వహించుకునేందుకు గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. స్థానికుల అవసరాలు తీర్చడంలో భాగంగా పండ్లు, కూరగాయలు, తినుబండారాలు, సామగ్రి తదితర వాటిని విక్రయించుకునేందుకు వసతులు కల్పించనుంది. గ్రామపంచాయతీలు, ప్రజాప్రతినిధులు, దాతలు చొరవ తీసుకుంటే త్వరగా అంగళ్ల నిర్వహణకు అనువైన ఏర్పాట్లు చేసుకోవచ్చు. అవసరమైన మౌలిక వసతులకు రెండు కేటగిరిలో కల్పించుకునేలా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 20 గదులు, 30 గదుల విస్తీర్ణంలో అభివృద్ధి చేసుకునేలా అవకాశం ఇచ్చారు. గ్రామ జనాభా, స్థలం, నిధుల లభ్యత తదితర వాటిని పరిగణలోకి తీసుకొని గ్రామపంచాయతీలే ఈ నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. 30 గదులకు రూ.15లక్షలు, 20గదులకు రూ.12.50 లక్షలు కేటాయించనున్నారు. వీటిని ఫ్లాట్ ఫాం, నీటి వసతి, మూత్రశాలలు, డ్రైనేజీలు పార్కింగ్ స్థలం అభివృద్ధి కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంగళ్ల నిర్వహణ ద్వారా గ్రామపంచాయతీలు ఆదాయాన్ని కూడా పెంపొందించుకోవచ్చు. వేలంపాట స్థలం కేటాయింపు లేదా అంగళ్లలో విక్రయించేవారి నుంచి పన్నులు కూడా వసూలు చేసుకోవచ్చు. జిల్లాలో 13 మండలాల్లో 280 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 354 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. మండల కేంద్రాలకు దూరంగా పెద్ద పంచాయతీలు ఆరేడు గ్రామాలకు కేంద్రంగా చిన్న పంచాయతీల్లోనూ వారంతపు సంతలు జరుగుతున్నాయి. పేట మండలం కోటకొండ, కృష్ణా, నర్వ, మద్దూరు, భూనీడు, మక్తల్, జక్లేర్, ఊట్కూరు, పులిమామిడి, బిజ్వార్, పెద్దజట్రం, ధన్వాడ, గన్మక్ల, కోస్గి, గుండుమాల్‌లలో వ్యాపారులు ప్రధాన రహదారులకు ఇరువైపులా కూర్చొని అసౌకర్యాల మధ్య వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఇబ్బందులతోనే విక్రయాలు చేపడుతున్నారు. తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్ల వసతిలేక లేకపోవడంతో ఇటు వ్యాపారులు, సంత బజారుకు వచ్చిన వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

## అయిదేళ్లుగా పూర్తికాని ప్రాజెక్టు పనులు

జయశంకర్ భూపాలపల్లి– దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన రిజర్వాయర్ భూపాలపల్లి మండలంలో ఉంది. వివిధ జిల్లాలకు ఇక్కడి నుంచే నీటిని ఎత్తిపోస్తారు. కానీ, భూపాలపల్లి మండలానికి ఎలాంటి ప్రయోజనం కలగడం లేదు.. ఈ నేపథ్యం లో భూపాలపల్లి, మహాముత్తారం మండలాలకు సాగునీరు అందించడానికి భూపాలపల్లి మండలం గొల్లబుద్ధారంలో సీతారామ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. దాదాపు ఐదేళ్లు అవుతున్నా పథకం పనులు పూర్తికాలేదు. 2019లో రూ.64 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. కానీ, ఇప్పటికీ కొనసాగుతున్నాయి. గొల్లబుద్ధారంలోని భీంఘన్‌పూర్ రిజర్వాయర్ వద్ద నిర్మిస్తున్న పంప్‌హౌస్‌లో 7 మోటార్ల ద్వారా ఆయా గ్రామాలకు నీటిని పంపింగ్ చేయాల్సి ఉంటుంది. గండికామారం, గొల్లబుద్ధారం గ్రామాలకు మూడు పంపులు, దీక్షకుంట, కొత్త తండా గ్రామాలకు రెండు పంపులు, దీక్షకుంట, గొల్లబుద్ధారం రెండు పంపుల ద్వారా 0.5 టీఎంసీల సాగునీటిని పంపిణీ చేస్తారు. ఇందుకోసం 9 కి.మీ మేర ప్రధాన పంపులైను నిర్మాణం పూర్తి చేశారు.



# అస్తవ్యస్తంగా ఆయకట్టుకు సాగునీటి సరఫరా



ఖమ్మం: నీటి పారుదల శాఖ పునర్ వ్యవస్థీకరణ అనంతరం భారీ నీటి పారుదల ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టుకు సాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. రెండేళ్లుగా చివరి భూములకు నీరందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక డివిజన్ ఏర్పాటు చేసి ఈఈ స్థాయి అధికారితో పాటు మండలానికో డీఈని నియమించినా పర్యవేక్షణ కొరవడుతోంది. ఎన్నెస్పీ కాలువలు ఏపీ, తెలంగాణ పరిధిలో విస్తరించి ఉన్నందున సమస్య జటిలంగా మారింది. తరచూ ఏపీలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సాగునీటి కోసం ఖమ్మంలోని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువలు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కాలువల కింద ఇదే పరిస్థితి నెలకొంది. ఎన్నెస్పీ ఎడమ కాలువ జలాశయం నుంచి ఖమ్మం వరకు 182 కి.మీ., ఖమ్మం నుంచి 21 ఎంబీసీగా వ్యవహరించే కాలువ 117 కి.మీ. వరకు మానిటరింగ్ డివిజన్ ఉండేది. గతంలో జలాశయం ప్రారంభం నుంచి కాలువ చివరి వరకు ఒకే నీటి సరఫరా ఈఈ పర్యవేక్షించేవారు. ఈయన ఎన్నెస్పీ సీఈ పరిధిలో ఉంటూ ఎడమ కాలువ పరిధిలోని ఎస్‌ఈలు, ఈఈలు కోరిన మేరకు ఆయా బ్రాంచి కాలువలకు నీటిని సరఫరా చేసేవారు. నీటిపారుదల శాఖ పునర్ వ్యవస్థీకరణ అనంతరం నాగార్జునసాగర్ జలాశయం సహా నల్గొండ జిల్లాకు ఒకరు, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు ఒక్కో సీఈ చొప్పున ముగ్గురున్నారు. ఎడమ కాలువ చివరి వరకు ప్రధాన కాలువకు సంబంధించి ప్రస్తుతం సాగర్ జలాశయం, నల్గొండ, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, కల్లూరు, ఖమ్మం, నూజివీడు వరకు తొమ్మిది మంది ఈఈలున్నారు. సీఈలు, ఈఈలకు మధ్యలో నల్గొండ, సాగర్ జలాశయం, సూర్యాపేట, కోదాడ, ఖమ్మం, కల్లూరులో ఆరుగురు ఎస్‌ఈలున్నారు. గతంలో ఇద్దరు మాత్రమే ఉండేవారు. వీరంతా తమ పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారుల సంఖ్య పెరిగినా నీటి సరఫరా క్షీణిస్తోంది. సాగర్ జలాశయం నుంచి పాలేరు రిజర్వాయర్‌కు 6,400 క్యూసెక్కుల నీరు రావాల్సి ఉండగా కొన్నాళ్లుగా 3,500 క్యూసెక్కుల వరకు మాత్రమే వస్తోంది. మధిర బ్రాంచి కాలువ: సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు వద్ద ప్రారంభమవుతుంది. దీని కింద 80 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా 50 వేల ఎకరాలు ఖమ్మం జిల్లాలో, 30 వేలు కృష్ణా జిల్లాలో ఉన్నాయి. 24 కి.మీ వెన్నవల్లి వరకు కల్లూరు ఈఈ, 24 నుంచి 48 కి.మీ. వరకు మధిర ఈఈ పరిధిలో ఉంది. కుడివైపు మధిర ఈఈ, ఎడమ వైపు ఏపీలోని నూజివీడు ఈఈ పరిధిలో ఉంటుంది. ఎగువన కల్లూరు ఈఈ పరిధి దాటి దిగువకు సాగునీరు అందటం గగనంగా మారింది. వెన్నవరం బ్రాంచి కాలువ: ఎస్సారెస్పీ స్టేజ్–1లో భాగమైన ఈ కాలువ(డీబీఎం–48) వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి వద్ద ప్రారంభమై ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వరకు 83.20 కి.మీ. పొడవున ఉంటుంది. 1.54 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. చివరి ఆయకట్టు 9 వేల ఎకరాలు ఖమ్మం జిల్లాలో ఉంది. గతంలో అంతా మహబూబాబాద్ ఈఈ పర్యవేక్షణలో ఉండేది. ఇప్పుడు ఐదుగురు ఈఈల పరిధిలోకి మారింది. అయినా జిల్లాలోని చివరి ఆయకట్టుకు సాగునీరు అందటం లేదు.ఎస్సారెస్పీ స్టేజ్–2లో భాగంగా ఈ కాలువ(డీబీఎం–60) వర్ధన్నపేట సమీపంలో మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద ప్రారంభమై 71.5 కి.మీ. పొడవున ప్రవహించి తల్లంపాడు వరకు విస్తరించింది. 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా ఖమ్మం జిల్లాలలో 73 వేల ఎకరాలు ఉంది. 58 వేల ఎకరాలు మాత్రమే స్థిరీకరించారు. గతంలో తొర్రూరు ఈఈ పరిధిలోఉండగా.. ఇప్పుడు నలుగురు ఈఈలు ఉన్నారు. అయినా జిల్లాలో ఆయకట్టుకు నీరు అందడం లేదు. భక్తరామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా ఈ కాలువకు పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని అందిస్తున్నారు. బోనకల్లు బ్రాంచి కాలువ: వైరా నియోజకవర్గంలో తనికెళ్ల వద్ద ప్రారంభమవుతుంది. 13 కి.మీ. వరకు వైరా ఈఈ, అక్కడి నుంచి 33 కి.మీ. వరకు మధిర ఈఈ, 47 వరకు ఏపీలోని కృష్ణా జిల్లా జగ్గయ్యపేట ఈఈ పరిధిలో ఉంటుంది. ఖమ్మం జిల్లాలో 60వేల ఎకరాలు, కృష్ణా జిల్లాలో 25వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ముగ్గురు ఈఈలున్నా చివరి ఆయకట్టుకు సాగు నీరందటం లేదు.

# అభివృద్ధి పనుల పేరుతో ఎర్రమట్టి తరలింపు..!



ధన్వాడ:గుత్తేదారులు, జేస్మీబీ, టిప్పర్ల యజమానులు అధికారుల కళ్లు గప్పి రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇష్టానుసారంగా మట్టి తరలిస్తున్నారు. పొలాల నుంచి తరలిస్తున్నట్లు పైకి చెబుతున్న ప్రభుత్వ గుట్టలు, రిజర్వు ఫారెస్ట్ గుట్టల్ని ఆనుకొని మట్టిని దోచేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం పన్ను రూపంలో ఆదాయాన్ని కోల్పోతున్నది. జిల్లాలో నారాయణపేట, దామరగిద్ద, ఊట్కూర్, మక్తల్, మాగనూర్, మరికల్, నర్వ మండలాల్లో విస్తారంగా గుట్టలు ఉన్నాయి. అభివృద్ధి పనుల పేరుతో వీటి నుంచి అనుమతులు లేకుండానే మట్టిని తీసుకెళ్తున్నారు. నిబంధనల ప్రకారమైతే మట్టి అవసరం ఉన్న వ్యక్తులు ముందుగా మైనింగ్ శాఖాధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. వారు సంబంధిత స్థలాన్ని పరిశీలించి ఎంతమేరకు మట్టి తరలించాలో నిర్ధేశిస్తూ అందుకు సరిపడ పన్ను చెల్లించాలని ఆదేశిస్తారు. డబ్బులు కట్టిన తర్వాతనే తరలింపునకు అనుమతులు ఇస్తారు. అయితే జిల్లాలో పై నిబంధనలేవీ పాటించడం లేదు. అభివృద్ధి పనులు చేస్తున్న గుత్తేదారులు సమీపంలో ఉన్న గుట్టల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తీసుకెళ్తున్నారు. వీరితో పాటు జేస్మీబీ, టిప్పర్ల యజమానులు కుమ్మకై వెంచర్లకు, ఇళ్ల పునాదులకు మట్టిని తరలిస్తూ జేబులు నింపుకొంటున్నారు. ఒక వారం రోజుల కిందట కంసాన్‌పల్లి, ఏమ్నోన్‌పల్లి బీటీ రహదారికి ఇరువైపులు మట్టి పర్చేందుకు గాను గుత్తేదారు అనుమతులు లేకుండానే ఏమ్నోన్‌పల్లి గుట్ట నుంచి మట్టిని తీసుకెళ్లారు. ఆ వెంటనే మూడు రోజుల కిందట మందిపల్లి గుట్ట నుంచి జేస్మీబీ సహాయంతో టిప్పర్ల ద్వారా మట్టిని మక్తల్ మండలంలోని వివిధ గ్రామాలకు తరలించారు. ధన్వాడ భారతగట్టు నుంచి ఎర్రమట్టిని యథేచ్ఛగా తీసుకెళ్లారు. ఇక్కడ రాత్రి పగలు అనే తేడా లేకుండా మట్టిని తీసుకెళ్లారు. రైతుల పొలాల నుంచి తీసుకెళుతున్నామని చెబుతూ రిజర్వు ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన హద్దురాళ్లను ఆనుకొని మట్టిని తీశారు. రాంకిష్టాయపల్లి, మంత్రోనిపల్లి, కిష్టాపూర్, కొండాపూర్, దుడుగుతండా, బుడ్డమర్రితండా శివార్లలో గుట్టలు ఉన్నాయి. ఇళ్ల నిర్మాణాల పేరుతో తరలిస్తున్న మట్టిని వెంచర్లకు అమ్ముకుంటున్నారు. నారాయణపేట మండలంలోని ఏక్లాస్‌పూర్, కోటకొండ, ఊట్కూర్ మండలంలోని నిడుగుర్తి, మక్తల్ మండలంలోని జక్లేర్ గుట్టల నుంచి అభివృద్ధి పనుల కోసమంటూ మట్టిని మండలేతర ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. మట్టిని తీయడం ద్వారా లభిస్తున్న భూమిని ఎవరికి వారే కబ్జా చేసుకుంటున్నారు. కారణాలేమిటో తెలియడం లేదు గాని కబ్జాను అరికట్టడంలో గ్రామ పంచాయతీలు, రెవిన్యూ అధికారులు ఘోరంగా విఫలమవుతున్నాయి. దీనిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోతున్నది. ఇష్టానుసారంగా మట్టి తరలిస్తుండటంతో భవిష్యత్ అవసరాలకు మట్టి దొరకని పరిస్థితులు ఏర్పడుతా యన్న అభిప్రాయం జనాల్లో వ్యక్తం అవుతున్నది. ఇకనైన అక్రమ మట్టి తరలింపును అడ్డుకునేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అడుగంటుతున్న సంగంబండ జలాశయం



మక్తల్ :నడి వేసవి రానేలేదు.. సంగంబండ జలాశయంలో నీటి నిల్వలు కనిష్ఠ స్థాయికి చేరువలో ఉన్నాయి. దీంతో కాలువ కింద సాగుచేసే మక్తల్, అమరచింత, నర్వ మండలాల రైతులు ఆందోళన చెందుతున్నారు. రిజర్వాయర్‌లో కేవలం 1.3టీఎంసీల నీరు మాత్రమే ఉండటం అది కూడా ఒక మీటరు నీటిని మాత్రమే గ్రావిటీ ద్వారా తరలించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ కాల్వ ద్వారా ప్రవహించే నీరు నెమ్మదించి మక్తల్, దండు పరిసరాలు దాటేలోపు వందలకొద్ది మోటార్లతో నీటిని తోడేయడం వల్ల కనీసం మంథన్‌గోడ్ వరకు కూడా నీరు వెళ్లడం లేదు. ఫలితంగా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. ఇదిలా ఉండగా ప్రభుత్వం ప్రతి ఏటా యాసంగిలో ఆరుతడి పంటలు వరికి బదులు ప్రత్యామ్నాయ పం టలు వేయాలని సూచించినా రైతులు పెడచెవిన పెడుతూ వరిసాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారని వ్యవసాయాధికారులు వాపోతున్నారు. మక్తల్ మండలంలో సగటున యాసంగి వరి 17వేల నుంచి 18వేల ఎకరాలు కాగా ఈ యాసంగిలో 22 వేలకు చేరుతుందని వ్యవసాయశాఖ అధికారి మిథున్‌చక్రవర్తి తెలిపారు. ఈ యాసంగి సాగు మొదట్లో చీడపీడల వల్ల పైరు సరిగా పెరగలేదు. రైతులు అప్పులు చేసి మరీ మందులు పిచికారీ చేయడంతో పెట్టుబడి కూడా అధికమైంది. దీనికి తోడు మార్చినెల మొదటి వారంలో నీటి ఎద్దడి రావడంతో వరిసాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోవచ్చని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ప్రత్యామ్నయంగా కృష్ణానది నీటిని సంగంబండ రిజర్వాయర్‌కు తరలించి రైతుల పంటలు కాపాడాలని చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం తిరస్కరించింది. జూరాల ప్రాజెక్టులోనూ కేవలం 5 టీఎంసీల నీరు మాత్రమే ఉందని అది వేసవిలో ఏర్పడే తాగునీటి సమస్యకు ప్రత్యామ్నయంగా నిల్వ ఉంచడం జరిగిందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. మరోపక్క కనీసం నెల రోజులు నీరు పారితే తప్ప యాసంగి పంట చేతికి రాదని రైతులు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. యాసంగిలో వరిసాగు సరికాదు : సంగంబండ రిజర్వాయర్‌కు ఉన్న పరిమితుల దృష్ట్యా యాసంగిలో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేసుకోవాలి. ఈ విషయాన్ని రైతులకు ఇదివరకే విన్నవించినా వరిసాగు చేసి ఇబ్బంది పడుతున్నారు. జలాశయాల్లో ఉన్న నీటితో వేసవిలో తాగునీటి సమస్య తీర్చిన తర్వాతనే సాగుకు నీటిని ఇవ్వాల్సి ఉంటుంది. ఇది ప్రభుత్వ నిర్ణయం. ఇక ముందు అయిన రైతులు యాసంగిలో ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి. జూరాల జలాశయంలో ఉన్న ఐదు టీఎంసీల నీరు ఏప్రిల్, మే నెలల్లో తాగునీటి ఎద్దడి తీర్చేందుకు సరిపోతుంది. ఎట్టి పరిస్థితిలోనూ ఈ నీటిని సాగుకు ఉపయోగించరాదని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయి. మక్తల్ ప్రాంత రైతులకు సంగంబండ రిజర్వాయర్ తప్ప మరే ప్రత్యామ్నయ నీటి వనరులు లేనందున నీటిని పొదుపుగా వాడుకోవాలి. సమీపంలో బోరుబావులు ఉన్న నీటిని సమర్థవంతంగా పంటలకు అందించి ప్రస్తుత పరిస్థితుల నుంచి గట్టెక్కాలి.

# ఈ-పాస్‌తో బియ్యం తూకాల్లో అక్రమాలకు అడ్డుకట్ట



వరంగల్:చౌక ధరల దుకాణాల్లో బియ్యం తూకంలో అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం దుకాణాల్లో బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఎంఎల్ఎస్ గోదాముల నుంచి తమకు సరఫరా చేసే రేషన్ బియ్యం తూకంలో తేడాలు వస్తున్నాయని డీలర్లు ఆరోపిస్తున్నారు. దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం జనగామ జిల్లాలో తొలిసారిగా ఈ నెల నుంచి ఈ పాస్ విధానాన్ని అమలు చేస్తోంది. ఎంఎల్ఎస్ పాయింట్లు ఉన్న కొడకండ్ల, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్‌లలో ఈ విధానాన్ని ప్రారంభించింది. రేషన్ బియ్యాన్ని ముందుగా గోదాముల నుంచి ఎంఎల్ఎస్ పాయింట్లకు పంపిణీ చేస్తారు. అక్కడి నుంచి వాటి పరిధిలోని గ్రామాల్లో చౌకధరల దుకాణాలకు డీలర్లకు కేటాయించిన పరిమాణంలో బియ్యం అందజేస్తారు. చౌక దుకాణాల్లో బియ్యం పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం రెండేళ్ల క్రితం లబ్ధిదారుల చరవాణికి ఓటీపీ పంపించే విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానంలో ఆశించిన మేర ఫలితం లేకపోవడంతో ఏడాది క్రితం లబ్ధిదారుల కుటుంబ సభ్యుల్లో ఒకరు వేలిముద్ర వేస్తేనే బియ్యం అందించే విధానాన్ని ప్రారంభించింది. అనంతరం అధికారుల తనిఖీల్లో చౌక ధరల దుకాణాల్లో బియ్యం నిల్వల్లో తేడాలను గుర్తించి డీలర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో.. తమ తప్పు లేదని, ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి వచ్చే బస్తాల తూకంలోనే తేడా ఉంటోందని వారు అధికారులకు విన్నవించారు. వారు పట్టించుకోక పోవడంతో డీలర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద డీలర్ల సమక్షంలోనే బియ్యం బస్తాలను తూకం వేసి దుకాణాలకు చేరవేయాలని న్యాయస్థానం ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో ఈ నెల నుంచి జిల్లాలోని గోదాముల్లో ఈ-పాస్ విధానాన్ని ప్రారంభించారు. దీంతో ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద డీలర్లు తమకు కేటాయించిన బియ్యం తూకాన్ని సరిచూసుకుంటారు. వేలిముద్ర వేసిన తర్వాత బియ్యాన్ని వాహనాల్లో దుకాణాలకు తరలిస్తారు. దీంతో.. ఇకపై డీలర్లు తమకు బియ్యంలో తరుగు వచ్చిందంటూ లబ్ధిదారులకు అందించే బియ్యంలో కోత పెట్టడం జరగదని, సరైన తూకంతో పంపిణీ చేస్తారని, అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈపాస్ విధానం హర్షణీయమేనని, దీంతో తమ శ్రమ పెరగడమే కాక గ్రామాలకు బియ్యం సరఫరా చేయడంలో ఆలస్యం జరుగుతుందని గోదాముల్లో పని చేసే హమాలీలు వాపోతున్నారు. గతంలో బియ్యం బస్తాలను నేరుగా లారీలో ఎక్కించి చౌకధరల దుకాణాలకు పంపించే వాళ్లమన్నారు. కొత్త విధానంలో ముందుగా బియ్యం బస్తాలను తూకం యంత్రంపైకి చేర్చాలని, తిరిగి వాటిని లారీల్లోకి చేర్చాల్సి వస్తుందన్నారు. యంత్రంపై కేవలం 50 క్వింటాళ్ల బరువును మాత్రమే తూకం వేసే వీలుండటంతో 150 క్వింటాళ్ల బియ్యాన్ని మూడు విడతల్లో తూకం వేయాల్సి వస్తుందన్నారు. తమ శ్రమకు అనుగుణంగా ప్రభుత్వం వేతనాలివ్వాలని కోరుతున్నారు.

# నత్తనడకన ఉపాధిహామీ



పెద్దపల్లి :జిల్లాలో జాతీయ ఉపాధిహామీ పథకంలో మంజూరైన సిమెంటు రహదారుల నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. సకాలంలో బిల్లులు రాకపోవడంతో పనులు చేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. ఏక కాలంలో పనులు ప్రారంభించడంతో యంత్రాలు, కూలీల కొరత సమస్య తలెత్తుతోంది. వివిధ కారణాలతో కొన్ని చోట్ల పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఈ నెలాఖరుతో ఆర్థిక సంవత్సరం ముగియనుండగా మిగిలిన పక్షం రోజుల్లో పనుల ప్రగతిపై ఆందోళన నెలకొంది. గడువులోగా చేయని పనులకు సంబంధించి వచ్చే ఏడాది కోటాలో అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధుల సహకారంతో అధికారులు గ్రామాల వారీగా పనుల ప్రగతిపై సమీక్షిస్తున్నారు. లోపాలను అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నారు. హడావిడిగా పనులు చేస్తుండటంతో నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.40.34 కోట్లు మంజూరయ్యాయి. జిల్లావ్యాప్తంగా 729 పనుల్లో ఇప్పటివరకు 247 చోట్ల పూర్తయ్యాయి. 232 పనులు ప్రగతిలో ఉండగా 250 చోట్ల ప్రారంభించలేదు. అన్ని మండలాల్లో ఒకేసారి పనులు మొదలవడంతో యంత్రాలు, మేస్త్రీలు, కూలీల సమస్య ఏర్పడింది. ముత్తారంలో 68 పనులకు 8 పూర్తి కాగా 6 ప్రగతిలో ఉన్నాయి. 54 పనులకు అతీగతీ లేదు. పాలకుర్తిలో 82 పనులకు 10 పూర్తి చేశారు. 23 ప్రగతిలో ఉండగా 49 చోట్ల ప్రారంభమే కాలేదు. పెద్దపల్లిలో 79 పనులకు 38 పూర్తి చేయగా 11 చోట్ల కొనసాగుతున్నాయి. ఇంకా 30 మొదలే కాలేదు. ఓదెలలో 70 పనులకు 21 పూర్తి చేయగా 17 చోట్ల ప్రగతిలో ఉండగా 32 ప్రారంభించలేదు. పల్లెల్లోని అంతర్గత రహదారిపై చినుకు పడితే చాలు.. నడవలేని పరిస్థితి నెలకొంటోంది. దశాబ్దాల తరబడి ప్రజలకు రాకపోకల కష్టాలు తీరడం లేదు. అంతర్గత రహదారులకు శాస్త్రీయ పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం ఉపాధిహామీలో 40 శాతం కూలీలు, 60 శాతం సామగ్రి వాటా నిష్పత్తి ఆధారంగా సిమెంటు రహదారులు నిర్మిస్తున్నారు. మార్చి నెలాఖరుతో గడువు ముగుస్తుండగా ఇప్పటికీ ప్రారంభించని పనులకు సంబంధించి నిధులపై సందిగ్ధం నెలకొంది. నిధులు వెనక్కి వెళ్లకుండా మొక్కుబడిగా పనులు చేసి ప్రగతిలో ఉన్నట్లు నివేదికలు చూపేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రహదారుల నిర్మాణం హడావిడిగా చేపడుతున్నారు. చాలా చోట్ల పనులు నాసిరకంగా దర్శనమిస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో మూణ్నాళ్లకే పగుళ్ల బారిన పడుతున్నాయి. సక్రమంగా నీటి తడులు అందించడం లేదు.

# నట్టేట ముంచేలా.. నెట్టింట మోసాలు



ఖమ్మం :సత్తుపల్లికి చెందిన ఓ న్యాయవాది క్రెడిట్ కార్డుకు దరఖాస్తు చేశారు. ఆ బ్యాంకు నుంచే ఫోన్ చేసినట్లు సైబర్ నేరగాళ్లు నమ్మబలికి అతడి వివరాలు సేకరించారు. వెంటనే న్యాయవాది బ్యాంకు ఖాతా నుంచి రూ.75వేలు కాజేశారు. బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఆగమేఘాలపై స్పందించిన పోలీసులు సదరు బ్యాంకు సిబ్బందితో మాట్లాడి నేరగాళ్లు ఆ డబ్బులు డ్రా చేసుకోకుండా నివారించగలిగారు. లింకులను క్లిక్ చేసి సినిమాలకు రేటింగ్ ఇస్తే రూ.వేలు చెల్లిస్తామంటూ పెనుబల్లి మండలం వీఎం బంజరలో ఓ ప్రభుత్వ ఉద్యోగి సెల్‌ఫోన్‌కు సందేశాలు వచ్చాయి. నిజమని నమ్మిన ఉద్యోగి లింకులను ఓపెన్ చేశారు. అతడి బ్యాంకు ఖాతా నుంచి విడతల వారీగా రూ.50లక్షల వరకు సైబర్ నేరగాళ్లు కాజేశారు. ఇది తెలిసి లబోదిబోమంటూ బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. ప్రతి పది మందిలో ఎనిమిది మంది తమ సెల్‌ఫోన్లలో అంతర్జాలాన్ని వినియోగిస్తున్నారు. కావాల్సిన వస్తువులు కొనటం, నచ్చిన సినిమాలు చూడటం, ఇతర పనులు చక్కబెట్టుకునే క్రమంలో సైబర్ నేరగాళ్లకు చిక్కుతున్నారు. తేరుకునేలోపే బ్యాంకు ఖాతాల్లో సొమ్ము మాయమవుతుండటంతో నిశ్చేష్టులవుతున్నారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి తప్పుడు చిరునామాలు, బ్యాంకు ఖాతాలతో సైబర్ నేరగాళ్లు విసిరే వలకు అమాయకులు చిక్కుకుని ఆర్థికంగా నష్టపోతున్నారు. నేరస్థులను పట్టుకునే ఆధారాలు సులువుగా దొరకవు. ఒకవేళ వారి ఆచూకీ లభ్యమైనా సొత్తును స్వాధీనపరచుకోవటం పోలీసులకూ అసాధ్యం. సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే కీలకమని పోలీసులు చెబుతున్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 నంబర్‌కు లేదా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేస్తే కాసింతైనా ఉపశమనం దొరకవచ్చునని అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడాది జనవరిలోనే ఉభయ జిల్లాల నుంచి రూ.75లక్షల వరకు సైబర్ నేరస్థులు కొల్లగొట్టారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఎన్‌సీఆర్‌బీ లెక్కల ప్రకారం సైబర్ నేరాలు జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. వీటిపై దృష్టి సారించిన రాష్ట్ర పోలీసు శాఖ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. ఇతర రాష్ట్రాలు, కేంద్ర దర్యాప్తు సంస్థల సమన్వయంతో పనిచేసేలా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. బాధితుల్లో సుమారు 70 శాతం మంది ఉన్నత విద్యావంతులేనని గణాంకాలు వెల్లడిస్తుండటం కొసమెరుపు.

# ఫలిస్తున్న చొరవ.. పాలేరుకు జలకళ



కూసుమంచి: ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం చూపిన చొరవ సత్ఫలితాలనిస్తోంది. పాలేరు జలాశయానికి సాగర్ నీటి చేరిక మెరుగుపడింది. సాగర్ ఎడమ కాలువ మొదటి జోన్ నుంచి జిల్లా అవసరాలకు రావాల్సిన స్థాయిలో గత రెండు రోజులుగా పాలేరు జలాశయానికి నీరు చేరుతోంది. సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు చూపించిన చొరవతో అవసరాల మేరకు నీరందుతోంది. కొద్దిరోజుల క్రితం ఆందోళనకరంగా ఉన్న పరిస్థితి నుంచి జిల్లా రైతులకు ఉపశమనం కలుగనుంది. ఇదే పరిస్థితి కొన్నాళ్లు కొనసాగితేనే సాగులో ఉన్న పంటలు చేతికందే అవకాశం ఉంది. పాలేరు జలాశయానికి సాగర్ నీటి చేరిక కొద్ది రోజుల క్రితం కలవరపెట్టింది. సాగర్ జలాశయం నుంచి ఎడమ కాలువకు విడుదల చేస్తున్న నీటిలో నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో నీటిని ఇబ్బడిముబ్బడిగా వినియోగించుకోవడంతో జిల్లాకు అతితక్కువగా నీటి చేరిక సాగింది. జిల్లాలో సాగులో ఉన్న పంటలకు నీరందించేందుకు 5 వేల క్యూసెక్కులకుపైగా నీటి అవసరం ఉండగా సాగర్ ఎడమ కాలువ మొదటిజోన్ నుంచి 3,500 క్యూసెక్కుల నుంచి 4 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే చేరుతుండటంతో నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. పం టలకు నీరందించే పరిస్థితి లేకపోవడంతో ప్రధానంగా సత్తుపల్లి నియోజకవర్గంలో పొలాలు బీటలు వారే పరిస్థితి ఏర్పడింది. ప్రజాప్రతినిధులు, అధికారుల ప్రయత్నం ఫలించిన నేపథ్యంలో పాలేరు జలాశయానికి సాగర్ జలాశయం నుంచి ఇన్‌ఫ్లో పెరిగింది. 5,612 క్యూసెక్కుల నీరు చేరాయి. అదే కొనసాగింది. అంతకు రెండు రోజుల ముందు 5 వేల క్యూసె క్కుల వరకు చేరాయి. పాలేరు జలాశయం నీటిమట్టం 15.80 అడుగు లకు పడిపోగా.. నీటిమట్టాన్ని పెంచుతూ జిల్లా అవసరాలకు సరిపడా సరఫరా చేస్తున్నారు. గత రెండు రోజులుగా జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యం కూడా పాలేరు జలాశయంలో నీటిమట్టం పెరుగుదలకు దోహదపడుతోంది. రెండో జోన్‌కు నీటి విడుదలను 2,800 క్యూసెక్కులకు తగ్గించిన అధికారులు కాలువకు నీటి విడుదలను నిలిపివేశారు. దీంతో జలాశయం నీటిమట్టం గణనీయంగా పెరిగింది. సాయంత్రం 6 గంటలకు 19.50 అడుగులకు చేరింది.

# లక్ష్యం.. ఐదు లక్షల మొక్కలు

## - వచ్చే హరితహారానికి అటవీ శాఖ నర్సరీల్లో పెంపకం



సంగారెడ్డి :అడవులు అంతరించి పోతుండటంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం మొక్కలు నాటడంతోపాటు సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తోంది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అటవీశాఖ నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేస్తోంది. మొక్కలు చక్కగా ఎదిగేలా ప్రత్యేకంగా జీవా మృతం అందిస్తున్నారు. జిల్లాలో ఆ శాఖ ఆధ్వర్యంలో ఐదు నర్సరీలు ఉన్నాయి. సంగారెడ్డి, జహీరాబాద్‌లో రెండు చొప్పున ఉండగా నారాయణఖేడ్‌లో ఒకటి ఉంది. ఆయా నర్సరీల్లో జూన్‌లో నాటేందుకు వీలుగా మొక్కల్ని సిద్ధం చేస్తున్నారు. ఐదు లక్షల మొక్కల్ని పెంచుతున్నారు. ఆవుపేడ, గోమూత్రం, శనగపిండి, నల్లబెల్లం, పుట్టమన్ను, వేపపిండి, డీఏపీని తగు మోతాదులో నీటిలో కలిపి జీవామృతాన్ని తయారుచేస్తున్నారు. డ్రమ్ములో కలిపి తయారుచేసిన జీవామృతాన్ని చిన్నచిన్న డబ్బాల్లో పోసుకుని ప్రతి మొక్కకూ అందిస్తున్నారు. దీనివల్ల మొక్కలు ఎదుగుదల బాగా ఉండటంతోపాటు రోగాలు కూడా దరిచేరవని అధికారులు చెబుతున్నారు.

# పల్లెలకు అమృత్ సరోవరం



కొత్తకోట:పల్లెల్లో నీటి ఎద్దడిని తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అమృత్ సరోవర్ పథకం అమలులోకి తెస్తూ నీటి వనరులను అభివృద్ధి చేస్తోంది. ఇందులో భాగంగా కుంటలు, చెరువుల మరమ్మతులతో పాటు కొత్త నిర్మాణాలను చేపడుతున్నారు. జాతీయ ఉపాధిహామీలో వీటిని చేర్చడం వల్ల కూలీలకు ఉపాధి లభిస్తోంది. గ్రామాల్లో భూగర్భ జలాల పెంపునకు ఇవి ఎంతో దోహదపడుతుండటంతో బహుళ ప్రయోజనాలు చేకూరనున్నాయి. అమృత్ సరోవర్ పథకంలో భాగంగా జిల్లాలో కుంటల మరమ్మతుకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తులకు ఎకరా భూమి ఉంటే కొత్తగా కుంట నిర్మాణం చేయవచ్చు. వీటికి గరిష్ఠంగా రూ.10 లక్షలు నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టే వీలుంటుంది. ఎలాంటి యంత్రాలు వినియోగించకుండా ఒక్కో చోట సుమారు వంద మంది కూలీలతో పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన కుంటల్లో 10 వేల ఘనపు అడుగుల మేర మట్టి పూడిక తీయనున్నారు. కరకట్ట బలంగా ఉండేందుకు పూడిక తీతలో వచ్చే మట్టిని పోయాల్సి ఉంటుంది. వర్షాకాలంలో వరదనీరు కుంటల్లోకి చేరి సత్ఫలితాలిస్తాయి.˝దతాయి. పశువులు, ఇతర వన్యప్రాణులు దాహార్తి తీర్చుకునేందుకు ప్రయోజనకరంగా వీటిని తీర్చి దిద్దనున్నారు.వనపర్తి జిల్లాలోని 14 మండలాల్లో గతేడాది 75 చెరువులు, కుంటల మరమ్మతులను మిషన్ అమృత్ సరోవర్‌లో గుర్తించి పనులు కొనసాగించారు. వీటిలో 18 కొత్త చెరువుల తవ్వకం, 57 పాత చెరువుల పునరుద్ధరణ, పూడిక తొలగింపు వంటి పనులు చేపట్టారు. ఒక్కో పనికి సుమారు రూ.7 లక్షలు కేటాయించారు. వీటిలో 70 పనులకు పరిపాలనాపరమైన అనుమతులు తీసుకోగా ఇప్పటి వరకు 20 పనులు పూర్తయ్యాయి. వర్షాలు కురిసే సమయానికి వీలైనంత త్వరగా వీటిని పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు.మరోవైపు ఈ ఏడాది సైతం 75 పనులు చేపట్టాల్సి ఉండగా గత ఏడాది లక్ష్యం పూర్తి కాకపోవడంతో జులై నాటికి కనీసం వంద పనులు పూర్తి చేయాలని లక్ష్యం ఉంచారు. జూరాల పరివాహక ప్రాంతంగా జిల్లాలో సాగునీటి వనరులు మెరుగ్గా ఉండడంతో రైతులు ఇందుకు ఆసక్తి చూపక పోవడం పనుల గుర్తింపు సమస్యగా మారింది. దీంతో పాత చెరువుల మరమ్మతులు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి.బహుళ ప్రయోజనం : రైతులకు, కూలీలకు, పశువులకు అమృత్ సరోవర్ ఎంతో మేలు చేస్తుంది.

# ప్రకృతి సేద్యం.. దిగుబడి పెంచేలా..!



కుమ్రం భీం ఆసిఫాబాద్: వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలన్న ఆశలో రైతులు పొలాల్లో హానికర రసాయనాలు, ఎరువులను వినియోగిస్తున్నారు. దీంతో పెట్టుబడులు పెరుగుతున్నాయే తప్పా దిగుబడులు మాత్రం ఆశించిన స్థాయిలో రాకపోవడంతో నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో పెట్టుబడులు తగ్గించి దిగుబడులు పెంచేలా ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లోని 500 మంది గిరిజన రైతులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇచ్చి 'ప్రకృతి వ్యవసాయం' చేయించేందుకు సన్నహాలు చేస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా రూ. 78.25 లక్షలను కూడా ఖర్చుచేయనున్నారు. పెట్టుబడుల భారాన్ని తగ్గించేలా రైతుబంధు, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు ఆయిల్ పామ్ తోట, ఉద్యానవనాలను ప్రత్యేక రాయితీల ద్వారా బిందు సేద్యం వంటి పరికరాలను రాయితీపై అందజే స్తోంది. తక్కువ ఖర్చుతో సాగయ్యే పంటలను ప్రోత్సహించేందుకు అనేక పథకాలను రాయితీలతో అమలు చేస్తోంది. ఇవేగాకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో సాగుచేసే రైతులకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రోత్సహిస్తోంది. పెట్టుబడి భారాన్ని మరింత తగ్గించేలా తాజాగా 'ప్రకృతి వ్యవసాయాన్ని' ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించింది. రాష్ట్రంలో ఉన్న నాలుగు ఐటీడీఏలు ఉట్నూర్, భద్రాచలం, ఏటూరునాగా రం, మన్ననూర్ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని అమలు చేయనున్నారు. యేటా ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో 500 మంది గిరిజన రైతులను ఎంపిక చేసి వారికి ప్రకృతి వ్యవసాయంలో శిక్షణ ఇవ్వనున్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగుచేసే పం టలు ప్రకృతి సహజసిద్ధమైన పోషక విలువలు కలిగి ఉండడంతో పాటు పెట్టుబడులు కూడా గణనీయంగా తగ్గనున్నాయి. ఇందులో రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకం ఏమాత్రం ఉండదు. సహజసిద్ధమైన విత్తనాలతోనే ఈ వ్యవసాయం చేయాల్సి ఉంటుంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎక్కువ శాతం గిరిజన రైతులు పత్తి, సోయా వంటి వాణిజ్య పంటలను మినహాయిస్తే జొన్న, మక్కజొన్న వంటి పంటలను సహజ సిద్ధంగానే సాగుచేస్తున్నారు. కొండ కోనల్లో గిరిజనులు సాగుచేసే జొన్న, మక్కజొన్న వంటి ఆహార పంటలకు చెప్పుకోదగిన విధంగా రసాయన ఎరువులు వినియోగించరు. పత్తి, వరి, సోయా, కూ రగాయలు చేసే రైతులు మాత్రం రసాయన ఎరువులు, పురుగుల మందులను వినియోగిస్తున్నారు. పెట్టుబడులు పెరిగిపోతున్నాయి.

# అంగన్‌వాడీలు, ఆసుపత్రులకూ సురక్షిత నీరు..



ఖమ్మం : మిషన్ భగీరథ ద్వారా ప్రజలందరికీ నల్లాల ద్వారా సురక్షిత నీటిని అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఇక నుంచి తెలంగాణలోని పాఠశాలలు, అంగన్‌వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకూ ఇదే నీటిని సరఫరా చేయనుంది. ఇప్పటికే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు ఖమ్మం జిల్లాలోని 584 పంచాయతీలు, వైరా, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీల్లోని ప్రతి ఇంటికీ నల్లాల ద్వారా స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తోంది. వీటితోపాటు జిల్లాలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు కూడా ఉచితంగా మంచినీటిని అందిస్తోంది. అదే విధంగా పంచాయతీ కార్యాలయాలు, చర్చీలు, మసీదులు, దేవాలయాలకు కూడా ఉచితంగా నల్లా కనెక్షన్లు ఇస్తోంది. ఈ ప్రక్రియ జిల్లాలో కొనసాగుతోంది. నల్లా ద్వారా ఇంటింటికీ మంచినీరు అందిస్తున్న ప్రభుత్వం.. అన్ని ప్రభుత్వ విభాగాలకూ మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం కనెక్షన్లు కూడా ఇస్తోంది. ఖమ్మం జిల్లాలోని 1,837 అంగన్‌వాడీ కేంద్రాలకు శుద్ధిచేసిన తాగునీటిని అందిస్తున్నారు. వీటిలో ప్రభుత్వ భవనంలో ఉన్న ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికీ మంచినీటిని అందించేందుకు నల్లా కనెక్షన్ ఇస్తున్నారు. ఇప్పటి వరకు 1,400 అంగన్‌వాడీలకు కనెక్షన్ ఇచ్చారు. జిల్లాలోని అన్ని ఆలయాలు, చర్చీలు, మసీదులకు కూడా మిషన్ భగీరథ మంచినీరే అందుతోంది. జిల్లాలో ప్రభుత్వ గుర్తింపులో లేని, ఉన్న దేవాలయాలు సుమారు 386 ఉన్నాయి. వీటన్నింటికీ మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఇచ్చారు. వీటితోపాటు సుమారు 2 వేల వరకు చర్చీలు ఉన్నాయి. వీటిలో కూడా అత్యధిక చర్చీలకు భగీరథ నల్లా కలెక్షన్లు ఇచ్చారు. వీటితోపాటు జిల్లాలో ఉన్న 287 మసీదులకు కూడా నల్లాలను బిగించారు. ఇవే కాకుండా ఇతర ఆలయాలకు కూడా అధికారులు నల్లా కనెక్షన్లు ఇచ్చారు. విద్యార్థులు కలుషిత, ఫ్లోరైడ్ నీరు తాగి వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు మిషన్ భగీరథ నీటిని ప్రతి పాఠశాలకూ అందిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో 1,004 ప్రాథమిక పాఠశాలలు, 211 ఉన్నత పాఠశాలలు, 56 గురుకులాలు, ఒక కేంద్రీయ విద్యాలయం, మోడల్ స్కూళ్లు, నవోదయ స్కూల్, 14 కేజీబీవీ పాఠశాలలు, 19 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 5 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఒక పీజీ కళాశాల ఉన్నాయి. మొత్తం 1,311 ప్రభుత్వ విద్యాసంస్థలకు నల్లా కనెక్షన్ ఇచ్చారు. గతంలో పాఠశాలల విద్యార్థులకు మంచినీరు అందాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలు పడాల్సి వచ్చేది. ఇప్పుడు నేరుగా పాఠశాలలకే నల్లా కనెక్షన్‌తో సురక్షిత నీటిని సరఫరా చేస్తుండడంతో విద్యార్థులకు తాగునీటి సమస్య తొలగిపోయినట్లయింది. జిల్లాలోని 584 గ్రామ పంచాయతీలుండగా అన్ని పంచాయతీ కార్యాలయాలకూ మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఇచ్చారు. కొన్ని గ్రామాల్లో ఉన్న కమ్యూనిటీ హాళ్లు, గ్రంథాలయాలకు కూడా నల్లా కనెక్షన్లు బిగించారు.

# సాగుతున్న పనులు.. స్పందిస్తేనే సొబగులు

నిర్మల్ :సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు మన ఊరు–మన బడి, మన బస్తీ–మన బడి కార్యక్రమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జిల్లా వ్యాప్తంగా 735 విద్యాలయాలుండగా, సుమారు 60వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మొదటి విడతలో 260 బడులను ఎంపిక చేశారు. ఇందులో రూ.30 లక్షల్లోపు వ్యయం కలిగినవి 178 ఉండగా, మండలానికి రెండు చొప్పున 38 చోట్ల అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే పలు చోట్ల పనులు పూర్తి దశకు చేరుకున్నాయి. అయితే కొన్ని చోట్ల నత్తనడకన, టెండరు దశలోనే ఉండడంతో ఇక్కట్ల మధ్య పిల్లలు చదువుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రూ.30 లక్షలకు పైగా వ్యయం కలిగినవి 82 ఉండగా.. దశల వారీగా ఇప్పటి వరకు 61 బడుల్లో టెండర్లు పూర్తయ్యాయి. వీటిలో 50 శాతం పనులు 40చోట్ల అయ్యాయి. రూ.కోటి వ్యయంలోపు కలిగిన వాటిని ఆయా విద్యాలయాల యాజమాన్య కమిటీలు, అధికారుల పర్యవేక్షణలో చేసేలా ఇటీవల ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో 17 బడులకు మోక్షం కలగనుంది. మిగతా నాలుగు అంతకు మించి ఉండడంతో టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విద్యాసంవత్సరం ముగింపునకు సుమారు నెల గడువు ఉంది. అనంతరం సెలవులు, వేసవి దృష్ట్యా వీటిపై ప్రత్యేక దృష్టిసారిస్తేనే సాకారమయ్యే అవకాశం ఉంది. నాణ్యత, త్వరితగతిన చేపట్టేలా అధికారులు తగిన చర్యలు తీసుకుంటేనే ఫలితం చేకూరనుంది. ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పి అత్యధిక శాతం ఉద్యోగులు, ఉపాధ్యాయులుగా ఉన్నత స్థానాల్లో నిలిపింది నిర్మల్ గ్రామీణ మండలంలోని వెంగ్వాపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఇది. ఏళ్ల కిందట నిర్మించిన భవనం



కావడం, ఇరుకైన గదుల్లోనే రోజులు వెళ్లదీస్తున్నారు. ఇక్కడ బోధన కోసం నలుగురు ఉపాధ్యాయులుండగా, తల్లిదండ్రుల కమిటీ సహాయంతో మరో ముగ్గురిని నియమించారు. జిల్లాలోనే మొదటిసారిగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభించింది ఇక్కడే. కనీస వసతులు కరవై విద్యార్థులు అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారు. మన ఊరు–మన బడిలో మొదటి విడతలో ఎంపికై సుమారు రూ.85 లక్షల వ్యయం కలిగి ఉండడంతో ఇటీవలే టెండరు దశ పూర్తయింది. ప్రస్తుతం ఇక్కడ 126 మంది పిల్లలు చదువుకుంటున్నారు. కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ప్రహరీ, పనిచేయని నీటి పథకాలు కలిగిన ఈ పరిస్థితి నిర్మల్ గ్రామీణ మండలం తల్వేద ప్రాథమిక పాఠశాలలోనిది. ఇక్కడ ఇద్దరు ఉపాధ్యాయులున్నారు. కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మన ఊరు–మన బడిలో మొదటి విడతలో ఎంపిక కాలేదు. దీంతో ఇక్కట్ల మధ్యే చదువుకోవాల్సి వస్తోంది.

# పని దినాల్లో పరుగు.. కూలీ చెల్లింపుల్లో మెరుపు!

సారంగాపూర్ : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిరుపేదలకు కల్పతరువుగా నిలుస్తోంది. పనిలేని సమయంలో ఉపాధి కల్పిస్తూ బాసటగా ఉంటోంది. అవసరాలు, ఆవశ్యకతను బట్టి సులువైన పనులు కల్పించి కూలీల్లో ఆసక్తిని పెంచారు. ఉపాధి పనులపై అవగాహన కల్పిస్తూ, చైతన్యపరుస్తూ చేతినిండా పని చూపించారు. సిబ్బందిపై నిరంతర పర్యవేక్షణ, సాంకేతిక, స్థానిక సమస్యలను అధిగమించి కూలీలకు పని కల్పించడంలో సారంగాపూర్ ఉపాధిహామీ అధికారులు ఉమ్మడి జిల్లాలో అగ్రగామిగా నిలిచారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగిన ఉపాధి హామీ పథకంలో కూలీలకు పని కల్పించడంలో నిర్మల్ జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఇందులో సారంగాపూర్ మండలం.. కూలీలకు అత్యధిక పని దినాలు కల్పించడంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీపీ, ఎంపీడీవో, ఏపీవో, సిబ్బంది కృషి ఫలితంగా.. కూలీలకు నిరంతర ఉపాధి చూపించామని ఏపీవో లక్ష్మారెడ్డి పేర్కొంటున్నారు. సారంగాపూర్ మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో 9,802 కుటుంబాల్లోని 15,805 మంది కూలీలకు 4,88,924 పనిదినాలు కల్పించారు. వీరికి రూ.10.24 కోట్ల కూలీ వేతనాన్ని చెల్లించి



ఉమ్మడి జిల్లాలో ముందు వరుసలో నిలిచారు. ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగపర్చి నిరుపేద కూలీలకు ఉపాధిని అందించడంలో సారంగాపూర్ ఈజీఎస్ సిబ్బంది సఫలీకృతులయ్యారు. వారాంతపు సమీక్షలు, నిరంతర పర్యవేక్షణ, ఉన్నతాధికారుల సలహాలు సూచనలతో ఈ స్థానంలో నిలిచాం. డీఆర్డీవో విజయలక్ష్మి, ఎంపీడీవో సరోజ, ఎంపీపీ తిరుపతిరెడ్డి ఎప్పటికప్పుడు తమను అప్రమత్తం చేసేవారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, మేట్లు ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేశారు. సమష్టి కృషి ఫలితంగా కూలీలందరికి పనులు కల్పించే అవకాశం కలిగింది.

# పంచాయతీకి ఆదాయం.. ప్రగతి సాకారం



భైంసా:గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులే ప్రధానం. చిన్నచిన్న పనులకు ప్రభుత్వంపై ఆధార పడకుండా స్వతహాగా ఆదాయం సమకూర్చుకుంటే మౌలిక వసతుల లేమి సమస్యలు అధిగమిం చవచ్చు. జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.5.70 కోట్లు, కేంద్రం ఇచ్చే రూ.5.54 కోట్లు అందడం లేదు. దీంతో ఇంటి పన్నులపైనే ఆధారపడగా.. అందరు బాధ్యతగా పన్నులను చెల్లించక పోవడంతో నిధులు సమకూరడం లేదు. చిన్నచిన్న మరమ్మతులు, ఇతర నిర్వహణ ఖర్చులు భారమవుతున్నాయి. దీంతో పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా.. పారిశుద్ధ్యం పేరిట చెత్త సేకరణ, సెగ్రిగేషన్ షెడ్లు వంటి వాటిని ఏర్పాటు చేసింది. తద్వారా సేంద్రియ ఎరువులు, తుక్కు సామగ్రి విక్రయంతో కొంతమేర నిధులు సమకూర్చుకునే వీలుంది. క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల మినహా అంతటా లక్ష్యానికి దూరంగా ఉన్నాయి. ఇది ఇలా ఉంటే ఆస్తి పన్నుల్లో చాలా వరకు వసూలు కావడం లేదని తెలుస్తోంది. జిల్లాలో గడువు దగ్గర పడుతున్నా.. 87శాతం మాత్రమే వసూలయ్యాయి. చిరు వ్యాపార కేంద్రాల లైసెన్సు, నాన్‌ట్యాక్స్, ట్రేడ్ లైసెన్స్ వంటి పన్నులు సెగ్రిగేషన్ షెడ్డులో తయారు చేసే సేంద్రియ ఎరువు, పొడి చెత్తలోని గాజు, అట్టముక్కలు, ఇనుము విక్రయాలతో. పరిపాలన విభాగంలోని ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేస్తే పంచాయతీలకు నిధులు సమకూర్చే అవకాశముంది. అందుకు ప్రజలు ఇంటి, ఆస్తి పన్నులను సకాలంలో చెల్లించి సహకరించాలి. గతంలో చెరువులు, కుంటల్లో చేపల పెంపకానికి వేలం వేస్తే కొంత ఆదాయం వచ్చేది. వాటిని ప్రభుత్వం మత్స్యశాఖకు అప్పగించి చెరువుల సామర్థ్యాన్ని బట్టి కొంత రుసుము నిర్ణయించింది. తద్వారా ఆ శాఖకు వచ్చే ఆదాయంలో 30శాతం నిధులు పంచాయతీలకు బదిలీ చేయాలి కానీ ఎక్కడా అమలు చేయడం లేదని సర్పంచులు వాపోతున్నారు. గ్రామాల్లో పంచాయతీ ఖాళీ స్థలాలను చిరు వ్యాపార కేంద్రాలు, దుకాణాల సముదాయాలకు అద్దెకు కేటాయించి ఆదాయం రాబట్టే అవకాశం ఉంది. ప్రకృతి వనాలు, గ్రీన్ జోన్ల మాదిరి పండ్ల తోటలను పెంచడం ద్వారా వేలం వేసి వ్యాపారులకు అప్పగిస్తే కొంతమేర ఆదాయం సమకూరే అవకాశముంది. సాగు భూములు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్లతో సంబంధిత శాఖకు వచ్చే ఆదాయంలోని వాటాను బాధ్యతగా పంచాయతీలకు మళ్లించాలి. వెంచర్లు, నిర్మాణాల అనుమతుల రుసుము బాధ్యతగా చెల్లించాలి. సంబంధిత అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా అక్రమార్కులకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. కుభీరు మేజర్ గ్రామ పంచాయతీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇక్కడ 1,962 కుటుంబాలకు 1,426 నివాసాలున్నాయి. ఇంటి, ఆస్తి పన్నులతోపాటు తైబజార్ ద్వారా ఏడాదికి రూ.16 లక్షలు రావాల్సి ఉండగా.. రూ. 10 లక్షలు వసూలవుతున్నాయి. రూ.6 లక్షల వరకు బకాయి పడగా.. అందులో ఎక్కువ శాతం ఇంటిపన్నులే ఉంటున్నాయి. ట్రాక్టరు, పంచాయతీలో వివిధ పనుల నిర్వహణ, వేతనాల చెల్లింపులకు అవి ఎటూ సరిపోక అప్పులు చేయాల్సి వస్తోంది. షెడ్ల నిర్వహణతో కొంత మేర ఆదాయం వస్తోంది. మరిన్ని ఆదాయ మార్గాలను ఎంచుకుని ప్రణాళికతో ముందుకెళతాం. ఆయా శాఖల నుంచి వచ్చే పంచాయతీ సెస్‌లపై దృష్టి సారించాలని అధికారులకు, కార్యదర్శులకు సూచిస్తాం.

# భూముల హద్దులు తేల్చడంలో సర్వేయర్ల నిర్లక్ష్యం



కరీంనగర్ :కరీంనగర్ రూరల్ మండలంలో సర్వే చేస్తున్న అధికారులు భూముల హద్దులు, విస్తీర్ణంలో వ్యత్యాసం తేల్చే సర్వేపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వానికి దరఖాస్తు చేసి రుసుం చెల్లించినప్పటికీ నెలల తరబడి యజమానులు నిరీక్షించాల్సి వస్తోంది. 'అదిగో.. ఇదిగో..' అంటు న్నారే గానీ కమతాల చిక్కులు తేల్చడం లేదు. ఫలితంగా బాధితులు ప్రైవేటు సర్వేయర్లను ఆశ్రయిస్తున్నారు. మరోవైపు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సర్వేయర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మామూళ్లు ముట్టజెబితేనే కొలతలకు అంగీకరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ధరణి వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత భూ వివాదాలు పెరుగుతున్నాయి. వీటిని సర్వే చేసి పరిష్కరించాలంటూ రైతులు చేస్తున్న విన్నపాలు బుట్టదాఖలవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 6,615 దరఖాస్తులు అపరిష్కృతంగా ఉన్నాయి. భూ సమస్యల పరిష్కారానికి రైతులు నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. భూమి సర్వే కోసం టీపన్(ప్రభుత్వానికి చెల్లించే పన్ను)ను మీసేవలో చెల్లిస్తే మూడు నెలల్లోగా సర్వేయర్లు కొలతలు తీయాల్సి ఉంటుంది. దస్త్రాల ఆధారంగా హద్దులు, విస్తీర్ణం తేల్చాల్సి ఉంది. అయితే నెలలు గడుస్తున్నా దరఖాస్తులకు మోక్షం లభించడం లేదు. భూ సర్వే చేయాలంటూ కార్యాలయాల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ధరణి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన తర్వాత భూ సమస్యలు పెరిగిపోతున్నాయి. చిన్నపాటి సాంకేతిక సమస్యతో ఆన్‌లైన్‌లో భూములు కనిపించక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే అదనుగా సర్వేయర్లు వసూళ్లకు పాల్పడుతున్నారు. జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. దరఖాస్తుదారులు ప్రభుత్వ సర్వేయర్లను కలిస్తే ప్రైవేటుగా సర్వే చేసుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నారు. రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు చేతిలో పెడితేనే సర్వే చేసి నివేదిక అందజేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఉమ్మడి జిల్లాలో 6,615 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

# నిర్లక్ష్యం వీడాలి.. సంరక్షణ పెరగాలి

సారంగాపూర్:ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా అధికారులు గ్రామాల వారీగా లక్ష్యాన్ని నిర్దేశించి మొక్కలను సిద్ధం చేస్తున్నారు. హరితహారంలో భాగంగా పల్లెకో నర్సరీ ద్వారా జిల్లా వ్యాప్తంగా 380 పంచాయతీల్లో డీఆర్డీఏ ద్వారా 41,77,475 మొక్కల పెంపకం చేపట్టేందుకు ప్రణాళిక తయారు చేశారు. ఇందులో నూతనంగా 19,43,700 పాత బ్యాగుల నుంచి మళ్లీ సిద్ధం చేసినవి 4,92,771 కాగా మరో 17,21,504 మొక్కలు ఆయా నర్సరీలలో ఇప్పటికే ఉన్నాయి. వీటిలో ప్రస్తుతం నూతనంగా 15,51,721, గతంలో ఉన్న మొక్కలు 39,1900 బ్యాగులు మట్టి నింపి విత్తనాలు విత్తారు. మిగతా విత్తనాలు విత్తినప్పటికీ మొలకెత్తకపోవడంతో తిరిగి వాటిల్లో విత్తనాలు విత్తి సిద్ధంగా ఉంచారు. అడగడుగునా నిర్లక్ష్యం కనపడుతుంది. ఒక్కో నర్సరీ నిర్వహణకు రూ.లక్షల్లో వ్యయం చేసి మొక్కలను సిద్ధం చేస్తున్నప్పటికీ నాటే సమయంలో నాటకుండా పడేయడం..నాటిన వాటికి సంరక్షణ చర్యలు లేకపోవడంతో ఏటా నిధులు వృథా అవుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. నాటిన మొక్కను బతికించేలా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేసినప్పుడే హరితహారం లక్ష్యం నేరవేరనుంది. నర్సరీల్లో పాలిథిన్ కవర్లలో మట్టినింపి విత్తనాలు నాటి మొక్కలు సిద్ధం చేయడం నుంచి నాటడం, వాటిని పెంచడం, సంరక్షణకు అధికంగా వెచ్చిస్తున్నారు. నర్సరీలలో పదినెలల పాటు కూలీకి రూ.257 చొప్పున చెల్లిస్తుండగా కవర్లలో మట్టి నింపి విత్తనాలు విత్తేందుకు దాదాపు రూ.1.20 వరకు వ్యయం చేయాల్సి వస్తుంది. మొక్కలను కవర్లలో పెంచే వరకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ నాటడం, సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనివల్ల ఒక్కో మొక్క నాటడానికి, పాదులు తీయడానికి రూ.37 చెల్లిస్తుండగా, వాటికి ఏర్పాటు చేసే రక్షణ కంచెలకు రూ.6, నీరు పోసేందుకు రూ.3 చెల్లిస్తున్నారు. ఇంత వ్యయం చేసినా మొక్క బతకించుకోకుంటే నిధులు వృథా అవుతున్నాయి. ప్రభుత్వం హరితహారం కింద ఏటా మొక్కలు నాటుతున్నా ప్రయోజనకరంగా ఉండడంలేదు. రహదారుల వెంట నాటిన మొక్కలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఇందులో సారంగాపూర్ పంచాయతీ ద్వారా హరితహారంలో రెండేళ్ల కిందట



ఫలసాయం అందించే మామిడి మొక్కల పెంపకం చేపట్టారు. ఇందుకు పంచాయతీ ద్వారా ఎస్సీ కాలనీ నుంచి భీమన్నగుట్ట వరకు రహదారికి ఇరువైపులా మామిడి మొక్కలను నాటారు.

# బొగ్గు ఉత్పత్తికి ఆటంకం

సత్తుపల్లి : ఈదురు గాలుల వానకు రోడ్లమీద మొత్తం వరదనీరు పారింది. లోతట్టు ప్రాంతాలకు వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందిపడ్డారు. ప్రధానంగా జేవీఆర్,కిష్టారంఓసీల్లో బొగ్గు ఉత్పత్తికిఆటంకం కల్గింది. జేవీఆర్ ఓసీలో 20వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 60 వేల ఘనపు మీటర్ల ఓబీ పను లు నిలిచిపోయాయి. పనులకు వర్షం ఆటంకంగా మారింది. పురపాలక సంఘం పరిధిలోని హనుమాన్‌నగర్ శివారు ప్రాంతంలోని ఫ్లైఓవర్ పక్కన ఇటీవల మిషన్ భగీరథ పైపులైన్ కోసం తీసి పూడ్చి వేసిన గుంత మీదుగా వరద నీరు పారడం తో మళ్లీ గొయ్యి ఏర్పడింది. అటుగా వెళ్తున్న ఓ కారు టైర్లు కూరుకు పోవడంతో బయటకు తీయాల్సి వచ్చింది.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**